


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 12-01-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 106 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# పింఛను సొమ్ము రెట్టింపు



## పింఛను సొమ్ము రెట్టింపు
## వృద్ధులు, వితంతువులకు పింఛను పెంపు
## చంద్రన్న సంక్రాంతి కానుక

నెల్లూరు: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పింఛనుదారులకు సంక్రాంతి కానుక అందించారు. నెలనెలా వృద్ధులు, వితంతువులకు ఇస్తున్న పింఛను సొమ్ము రెట్టింపు చేస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రజలకు ఇదే తన సంక్రాంతి కానుక అని తెలిపారు. పాత, కొత్త పింఛన్లు కలిపి ఫిబ్రవరి నెలలో రూ.3వేలు అందిస్తామన్నారు. మార్చి నుంచి అంతా రూ.2వేలు పింఛను తీసుకుంటారని స్పష్టంచేశారు. నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా బోగూరులో నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులెవరూ అధైర్యపడొద్దని అప్పట్లో రూ.200గా ఉన్న పింఛనును రూ.1000కి పెంచామన్నారు. దాన్ని మరోసారి రెట్టింపు చేస్తూ జనవరి నుంచి నెలనెలా రూ.2వేలు చొప్పున ఇవ్వనున్నట్టు ప్రకటించారు. ఇంటికి పెద్ద కొడుకుగా ఉంటానని భరోసా ఇచ్చానని తరువాయి 2లో..

# చిరు వ్యాపారులకు మోదీ సంక్రాంతి కానుక



న్యూఢిల్లీ : చిరు వ్యాపారులకు కానుక ఇచ్చేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం పరిశీలిస్తోంది. చిన్న, మధ్య తరహా వ్యాపారులకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రణాళిక రచిస్తోంది. ఈ రంగాలకు చెందిన జీఎస్టీ నమోదిత వ్యాపారులకు ఈ సదుపాయం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

జీఎస్టీ నమోదిత చిన్న, మధ్య తరహా వ్యాపారులకు ఈ బీమా సదుపాయం కల్పించాలనుకుంటున్నట్లు, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన తరహాలో దీనిని అమలు చేయబోతున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ బీమా ప్రీమియం కూడా ఈ వ్యాపారులకు అందుబాటులో ఉండేలా నిర్ణయిస్తారని పేర్కొన్నాయి. టర్నోవరును బట్టి రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నాయి. ఈ పథకాన్ని తరువాయి 2లో..

# జగన్ దర్శించుకున్న అమీన్ పీర్ దర్గా



కడప: సుదీర్ఘ ప్రజాసంకల్పయాత్రను విజయవంతంగా పూర్తిచేసుకుని కడప జిల్లాకు చేరుకున్న ఏపీ ప్రతిపక్ష నేత, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమీన్ పీర్ దర్గాను దర్శించుకున్నారు. దర్గా వద్దకు చేరుకున్న జననేతకు పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. దర్గా పెద్దలు కూడా వైఎస్ జగన్‌కు ఎదురొచ్చి.. లోనికి ఆహ్వానించారు. దర్గాలో వైఎస్ జగన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడి ఆచారం ప్రకారం వైఎస్ జగన్ చాదర్ సమర్పించారు. ?

ప్రజాసంకల్పయాత్ర ప్రారంభానికి ముందు వైఎస్ జగన్ తిరుమల శ్రీవారిని, అమీన్ పీర్ దర్గాను దర్శించిన సంగతి తెలిసిందే. అయితే 14 నెలల పాటు కొనసాగిన పాదయాత్ర విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో ఆయన మొక్కులు చెల్లించుకునేందుకు సంకల్పించుకున్నారు. గురువారం అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకన వెళ్లిన వైఎస్ జగన్.. సామాన్య భక్తునిలా క్యూ లైన్‌లో వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకున్నారు. తిరుమలలోనే బస చేసిన జననేత అనంతరం ఉదయం వైఎస్సార్ జిల్లాకు చేరుకున్నారు. వైఎస్సార్ జిల్లాకు చేరుకున్న వైఎస్ జగన్‌కు ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పడుతున్నారు. దారి పొడుగున పూల వర్షం కురిపిస్తూ.. తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

### హార్టికల్చర్ విద్యార్థులకు జగన్ భరోసా

అధికారంలోకి రాగానే హార్టికల్చర్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హామీ తరువాయి 2లో..

### అభ్యంతరాలు లేకుండా ఉపాధ్యాయులందరూ

# ఓటు నమోదు చేసుకోండి



- ఉపాధ్యాయ ఓటర్ల 9,229 దరఖాస్తుల తిరస్కరణ
- క్లైమ్స్ మరియు అభ్యంతరాలుంటే తెలపండి
- అనంతరం క్లైమ్స్ మరియు అభ్యంతరాలు పరిష్కారం
- ఫిబ్రవరి 20న తుది ఓటర్ల జాబితా ప్రకటన
- ఆర్‌డీఓ, ఓటర్ల నమోదు అధికారి చంద్రశేఖర్ రెడ్డి

విశాఖపట్నం: ఉత్తరాంధ్ర శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికలకు ఓటర్లుగా నమోదు అయ్యేందుకు చేసుకున్న వాటిలో 9,229 దరఖాస్తులను తిరస్కరించడం తరువాయి 2లో..

### అధికారంలోకొస్తే

# ఏపీకి హోదా తెప్పిస్తా

#### దుబాయ్ పర్యటనలో రాహుల్ హామీ



దుబాయ్: సార్వత్రిక ఎన్నికల అనంతరం తాము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ తరువాయి 2లో..

# పార్టీ మారాల్సిన అవసరం నాకేంటి?

## తెదేపాను వీడే ప్రసక్తే లేదు .. మంత్రి అఖిలప్రియ



కర్నూలు: తెదేపాను వీడే ప్రసక్తే లేదని భూమా కుటుంబం స్పష్టం చేసింది. తాము పార్టీ మారుతున్నట్టు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను ఏపీ పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ, నంద్యాల ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి కొట్టిపారేశారు. తాము తెదేపాలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. నా చెల్లెల్ని కూడా తీసుకొని నేను జనసేనలోకి వెళ్తున్నానని ఒక ఛానల్‌లో ప్రచారం చేస్తున్నారని అఖిలప్రియ అన్నారు. అసలు తెదేపా నన్నెందుకు దూరం పెడుతుంది? పార్టీ మారాల్సిన అవసరం నాకేంటని ఆమె ప్రశ్నించారు. పార్టీకి, తనకు మధ్య ఎలాంటి ఇబ్బందులు లేవని అఖిలప్రియ స్పష్టం చేశారు.

ప్రాణం ఉన్నంత వరకు తెదేపాలోనే..

తాము పార్టీ మారతామంటూ రెండు మూడు రోజుల తరువాయి 2లో..




# ప్రజాసంక్షేమమే టీడీపీ లక్ష్యం

వార్త 8వ పేజీలో..






# చంద్రన్న కానుకలు పంపిణీ



అనకాపల్లి : కశింకోట మండలంలోని జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ శుక్రవారం జన్మభూమి కానుకలను పంపిణీ చేసారు. ఆరవ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కొత్తపేట బుచ్చెయ్యపేటలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపిపి పంచదార్ల లక్ష్మి, వైస్ ఎంపిపి ఉగ్గిన రమణ మూర్తి, ఆర్ఈసిఎస్ చైర్మన్ మలసాల రమణారావు ఆద్వర్యంలో చంద్రన్న కానుకలను పంపిణీ చేసి గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.

## 17వ తేదీ నుండి మీసేవలు బంద్

### తమ డిమాండ్లను పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం



కాట్రేనికోన : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీసేవ ఆపరేటర్ల సంక్షేమ సంఘం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, మరియు తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 17వ తేదీ నుండి మీసేవలు బంద్ ప్రకటిస్తున్నామని కాట్రేనికోన మండలం మీసేవ ఆపరేటర్లు తెలిపారు. మీసేవలు ప్రభుత్వ పరంగా గుర్తించి 18,500 వేతనం ఇవ్వాలని, ఇంటర్నెట్ కరెంట్ ఉచితంగా సరఫరా చేయాలని, కంప్యూటర్లు ఫర్నీచర్ ఉచితంగా ఇవ్వాలని, ప్రమాద జీవిత బీమాను, షాపు భీమాలను ప్రభుత్వమే చెల్లించాలని కాట్రేనికోన మండలంలో మీసేవ ఆపరేటర్లు కాట్రేనికోన తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టపర్తి రవీంద్రనాథ్, జగదీష్(నాని), శ్రీనివాసరావు, కె. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి విద్యావిహార్ నందు సంక్రాంతి సంబరాలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక శ్రీ సత్యసాయి విద్యా విహార్ నందు సంక్రాంతి సంబరాలు అత్యంత ఘనంగా జరిగాయి. విద్యార్థిని, విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. ముఖ్యంగా హరిదాసు, జంగమ దేవరులు, గంగిరెద్దు, బుడబుక్కలు, కవులు, సంఘ సంస్కర్తలు, రైతులు, సోదమ్మలు మొదలైన వేషధారణలతో విద్యార్థులు ఎంతో ఆకట్టుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గాలిపటాలు ఎగురవేసి భోగి మంటలు వేసి గొబ్బి పాటలు పాడారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ హరిప్రసాద్ మాట్లాడుతూ సనాతన మన తెలుగు సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలని, వాటి ప్రాధాన్యతను భావి తరాలకు తెలియజేయాలని, ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందముగా జరుపుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.శివకుమార్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కుడారై పాశురం



రావులపాలెం: కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో ముసలి రామాలయం ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీసీతారామ చంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ అర్చకులు పాణంగిపల్లి జనార్ధన కేశవమూర్తి బ్రహ్మత్వంలో "కుడారై" పాశురం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా 108 గంగాళాలతో గోదాదేవి అమ్మవార్కి క్షీరాన్నం నివేదన సమర్పించి భక్తులకు ప్రసాదంగా అందించారు. అనంతరం తిరుప్పావై దివ్య ప్రవచనాలతో గోదాదేవి అమ్మవారిని పెండ్లి కుమార్తెగా అలంకరించి, మంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమానికి పోతంశెట్టి కనికిరెడ్డి, చిన్న కెవి, మల్లిడి కోటేశ్వరరెడ్డి, తేతలి భూపాల్‌రెడ్డి, మణికంఠ, దుళ్ళ వెంకటేశ్వర్లు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీనివాసునికి కూడారై ఉత్సవం

విజయనగరం: ధనుర్మస సందర్భంగా స్థాని శ్రీకణ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 108 దినుసులతో (కూడారై) నివేదన చేశారు. ఆలయ అర్చకులు పీసపాటి సంపత్‌కుమార్ ఆచార్యులు, శ్రీమన్నారాయణ శ్రీనివాసునికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిరవ్హఇంచారు. శ్రీనివాస సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదవితరణ చేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కూడారై వెల్లుంశీర్ గోవిందా పాశురంను పురస్కరించుకుని దేవాలయం ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు గావించారు.

# నిరుద్యోగ యువతకు పోషకాహారం



విజయనగరం: స్థానిక అయ్యన్నపేట సమీపంలో గల లేఅవుట్‌లో వివిధ సాయుధ దళ ఉద్యోగాలకు శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతకు పోషకాహారాన్ని విజయనగరం పట్టణానికి చెందిన " వై గేర్ రడీమేడ్ షాపు"యజమాని ఉటుకూరి జయ సత్యప్రసాద్ శుక్రవారం అందజేసారు. పోలీసుకానిస్టేబులు బాసిన చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సుమారు 100మంది నిరుద్యోగ యువకులు వివిధ సాయుధ దళాలలో (ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్, ఆర్‌పిఎఫ్, ఆర్మీ ఉద్యోగాలు) చేరేందుకు శారీరక ధారుఢ్య శిక్షణను పొందుతున్నారు. వీరంతా దూర ప్రాంతాలను నుండి ఇక్కడకు వచ్చి, స్థానికంగా చిన్నచిన్నగదులను అద్దెకు తీసుకొని, వివిధ ఉద్యోగ ప్రయత్నాలు చేసున్నట్లు, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు. తన ఆసక్తిని తెలియజేసి, వారి శారీరక ధారుఢ్య శిక్షణకు ఉపయోగపడేందుకు రూ॥5వేలు విలువ కలిగిన పోషకాహారాన్ని (బెల్లం, అటుకులు, శనగపప్పు,కర్జూరం) కానిస్టేబులు బాసిన చంద్రశేఖర్‌కు అందజేసారు. సత్యప్రసాద్ సేవా నిరతిని నిరుద్యోగ యువకులు,పోలీసు కానిస్టేబులు చంద్రశేఖర్‌లు అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి

### - మంత్రి అయ్యన్నపాత్రుడు



తామరంలో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అయ్యన్నపాత్రుడు, ఎంపీ శ్రీనివాసరావు

మాకవరపాలెం ; గత అరవై ఏళ్లుగా ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి పనులతో, దేశంలో అగ్రగామిగా నిలుస్తుందని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. విశాఖపట్నం జిల్లా మాకవరపాలెం మండలం తామరంలో రూ.2కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక దూరం గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చొరవతో దక్కిందన్నారు. ఈ కార్యక్రమాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 6అవార్డులను పంచాయతీరాజ్ విభాగానికి అందించినట్లు చెప్పారు. ఇంత అభివృద్ధి జరుగుతున్నా ప్రతిపక్షనాయకులకు పట్టవని, అదేపనిగా విమర్శలకు దిగడం సరికాదన్నారు. 14నెలలు జైల్లో ఉన్న వ్యక్తిని దొంగ అని కాకుండా ఏమని వర్ణిస్తామని ప్రతిపక్షనాయకులు జగన్‌ను ఉద్దేశించి పరోక్ష వాక్యలు చేశారు. లక్షలాది రూపాయలతో రుణమాఫీ చేస్తే హర్షించాల్సిన నాయకులు స్థాయిని మరిచి విమర్శలు చేస్తున్నారన్నారు. అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో చేపట్టిన రుణమాఫీ కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపడితే, ప్రస్తుతం చేసిన రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చును భరించిందన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేసి, పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మళ్లీ గెలిపించాల్సిన అవసరం

ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ, మండల తెదేపా అధ్యక్షులు రుత్తల శేషుకుమార్, ఉప ఎంపీపీ వబ్బలరెడ్డి వెంకటరమణ, మండల తెదేపా మహిళా అధ్యక్షురాలు రుత్తల రమణమ్మ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జన్మభూమి-మా ఊరు చివరి కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో తెలుగుదనం ఉట్టి పడేలా అలరించి భోగి మంటలను వేసి ఉల్లాసముగా గడిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రామ్ శ్రీనివాస్, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు నిర్మల కుమారి, రవిమాష్టారు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## అభ్యంతరాలు లేకుండా ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు చేసుకోండి

జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఓటర్ల నమోదు అధికారి సి. చంద్రశేఖర రెడ్డి తెలిపారు. క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలు పొందుపర్చేందుకు ఫిబ్రవరి 10 వరకూ అవకాశం కల్పించడం జరిగిందని, తిరస్కరణకు గురైన దరఖాస్తుదారులు అందరూ సంబంధిత ధృవీకరణ పత్రాలను పొందుపర్చి ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. తుది ఓటర్ల జాబితా ఫిబ్రవరి 20 ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికలకు ఓటర్లుగా నమోదు అయ్యేందుకు మొత్తం 17,292 దరఖాస్తులు చేసుకున్నారన్నారు. అందులో కొన్ని తిరస్కరణకు గురయ్యేందుకు గల కారణాలను వివరిస్తూ గత ఆరేళ్ల వ్యవధిలో మూడు సంవత్సరాల పాటు ఉపాధ్యాయులుగా చేసిన వారు ఓటర్లుగా నమోదు అయ్యేందుకు అర్హులన్నారు. అంతేకాకుండా పొందుపర్చిన రెసిడెన్సియల్ అడ్రస్‌లో వారు లేకపోవడం కూడా ఒక కారణమన్నారు. చాలామంది రెండు మూడు సార్లు దరఖాస్తు చేసుకోవడం కూడా గమనించడమైనదన్నారు. అనంతరం గుర్తింపు పొందిన పలు జాతీయ పార్టీల ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ఆయన సమావేశమై ఈ సమస్యను వివరిస్తూ అర్హులందరూ ఓటర్లయ్యేందుకు సహకరించాలన్నారు. ఐఎన్‌సి పార్టీ ప్రతినిధి ఎస్. సుధాకర్, బిజెపి ప్రతినిధులు ఎన్. విజయానంద రెడ్డి, బిఎస్ నాయుడు, కె. భాస్కర్ కుమార్, వైఎస్ఆర్ సీపీ ప్రతినిధి కె రంగయ్య, సిపిఎం ప్రతినిధి వివి శ్రీనివాసరావు మ0రియు కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మూర్తి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పింఛను సొమ్ము రెట్టింపు

గుర్తు చేశారు. నెలనెలా ఉద్యోగులకు ఎలాగైతే జీతాలు వస్తాయో.. అదే తరహాలో పింఛన్లు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. వృద్ధులు, వితంతువులు వయోభారంతో, మందులు కొనుక్కొనేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొనే పింఛన్లు పెంచామన్నారు. ఎంత ఖర్చయినా పర్వాలేదని, పేదల సంక్షేమమే తనకు ముఖ్యమని చెప్పారు. సంపద సృష్టించి రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతానని.. తిరిగి ఆ సంపదను ప్రజలకే పంచుతానని చంద్రబాబు తెలిపారు. ప్రతినెలా ఇచ్చే పింఛను సొమ్ము రెట్టింపు కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా 54లక్షల మంది పింఛనుదారులకు లబ్ధి చేకూరనుంది.

## చిరు వ్యాపారులకు మోదీ సంక్రాంతి కానుక

ఈ నెలలోనే ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు తెలిపాయి. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ఇటువంటి పథకాన్ని వ్యాపారుల కోసం అమలు చేస్తోంది. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన క్రింద రూ.2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నారు. దీనికి సంవత్సరానికి రూ.12 ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది.

ఇచ్చారు. 3648 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రజాసంకల్ప యాత్ర అనంతరం జిల్లాకు వచ్చిన ఆయనకు ప్రజలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరులో హార్టికల్చర్ వర్శిటీ విద్యార్థులు ప్రతిపక్షనేతను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. హార్టికల్చర్‌లో కొన్నేళ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్లను ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి జగన్ స్పందిస్తూ.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలకు తొలి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు.

గ్రామ సచివాలయం అనే కాన్సెప్ట్‌ను అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో అమలు చేస్తామని, ఇందులో అగ్రికల్చర్, హార్టికల్చర్ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రైతులకు టెక్నికల్‌గా సలహాలు, సూచనలు ఇచ్చే హార్టికల్చర్ విద్యార్థుల సేవలను ఉపయోగించుకుంటామని తెలిపారు. మరో ఆరునెలల్లో దేవుడి ఆశీస్సులతో కొత్త ప్రభుత్వం వస్తుందని, చంద్రబాబు హయాంలో ధర్నాలు చేసి అనవసరంగా చదువులు పాడుచేసుకోవద్దని ఈ సందర్భంగా వైఎస్ జగన్ విద్యార్థులకు సూచించారు.

## అధికారంలోకొస్తే ఏపీకి హోదా తెప్పిస్తా

గాంధీ పునరుద్ఘాటించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం దుబాయ్‌లో ఉన్న రాహుల్.. అక్కడ పని చేస్తున్న భారతీయ కార్మికులను కలిశారు. స్థానిక లేబర్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మేం చేసే మొదటి పని ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడం. గతేడాది మార్చిలో హోదా కోసం ఏపీకి చెందిన నాయకులు జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేశారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. రాష్ట్రం విడిపోయాక ఏపీకి కచ్చితంగా ఇవ్వాల్సిన ముఖ్య హామీని ప్రధాని మరిచారు. ఏపీకి ఇవ్వాల్సిన రుణం గురించి మనమంతా కలిసి భారత ప్రభుత్వానికి, మోదీకి అర్థమయ్యేలా చెప్పాలి. అని అన్నారు.

దుబాయ్‌లోని భారత కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. దుబాయ్ అభివృద్ధిలో భారత కార్మికుల పాత్ర చాలా ఉంది. ఇక్కడి ఎత్తైన భవనాలు, పెద్ద మెట్రో స్టేషన్లు, విమానాశ్రయాలు, రోడ్లు మీ శ్రమ, చెమటతోనే నిర్మితమయ్యాయి. మీరు లేకుండా ఇదంతా ఇక్కడ సాధ్యమయ్యేది కాదు. భారత కార్మికుల వల్లే ఈ రోజు దుబాయ్ ప్రపంచంలోనే ఒక ప్రత్యేక నగరంగా ఉంది. అంతేకాక పేదరికంలో ఉన్న మీ ఆప్తులకు అండగా ఉంటున్నారు. ఇందుకు మీ అందరికీ ధన్యవాదాలు అని రాహుల్ అన్నారు.

## పార్టీ మారాల్సిన అవసరం నాకేంటి?

నుంచి వార్తలు వస్తున్నాయని, ప్రాణం ఉన్నంత వరకు తెదేపాలోనే ఉంటామని భూమా బ్రహ్మానందరెడ్డి స్పష్టంచేశారు. భూమా కుటుంబం రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది కూడా తెదేపాలోనేనని, చివరి దాకా ఆ పార్టీలోనే కొనసాగుతామని ఆయన తెలిపారు.

# ఖేల్ ఇండియా రెజ్లింగ్ పోటీలకు కొయ్యూరు

కొయ్యూరు : ప్రతిష్టాత్మక ఖేల్ ఇండియా రెజ్లింగ్ పోటీలకు రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జుర్లోయి మహేశ్వరి ఎంపికైంది. ఈమెది ముంచింగిపుట్టు మండలం పనసపుట్ గ్రామానికి చెదిన సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టింది. గత నెల 6వతేదీ నుంచి 14వ తేదీ వరకు హరియాణాలో నిర్వహించిన జాతీయ రెజ్లింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ఖేల్ ఇండియా రెజ్లింగ్ పోటీలకు మహేశ్వరి ఎంపికైంది. ఈ నెల 5వ తేదీ నుంచి 14 వరకు మహారాష్ట్రంలోని పూనేలో జరుగుతున్న ఖేల్ ఇండియా రెజ్లింగ్ పోటీలలో పాల్గనేందుకు మహేశ్వరి వెళ్లింది. ఈమెకు కోచ్‌గా స్థానిక ఆశ్రమ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్(పిడి) అంబటి నూకరాజు వ్యవహరిస్తున్నారు. మహేశ్వరిని ఖేల్ ఇండియా రెజ్లింగ్ పోటీలకు ఎంపికవ్వడం పట్ల కోచ్ నూకరాజు, ఏటిడబ్ల్యూఒ శ్రీనివాసరావు, ఎంఇఒ బోడంనాయుడు అభినందించారు.

# జిల్లా, మండల కేంద్రాల్లో సంక్రాంతి సంబరాలు

### జిల్లా కేంద్రం వుడా చిల్డ్రన్ థియెటర్‌లో ఉదయం 10 గంటల నుండి -ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు, సిబ్బంది పాల్గొనాలని విజ్ఞప్తి

### - జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: శనివారం మండల కేంద్రాల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం వుడా చిల్డ్రన్ థియెటర్‌లో శనివారం ఉదయం 10 గంటల నుండి తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఈ సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా అన్ని మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధురవాడ శిల్పారామంలో ఉదయం నుండి సాయంత్రం వరకూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ వేడుకల్లో భాగంగా గ్రామీణ వాతావరణాన్ని తలపించే విధంగా అన్ని రకాల పోటీలు, ప్రదర్శనలు, సాంస్కృతి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గంగిరెడ్లు, హరిదాసులు, బొమ్మల కొలువు, గొబ్బెమ్మల ప్రదర్శనలు ఉంటాయన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉచ్చారణ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు. ఈ సంబరాల్లో ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**సంబరాల ఏర్పాట్లను సమీక్షిస్తున్న జె.సి.-2 ఎ. శిరి**

జిల్లా కేంద్రం ఉడా చిల్డ్రన్ థియెటర్‌లో నిర్వహించే సంక్రాంతి సంబరాల ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ - 2 ఎ. శిరి శుక్రవారం ఎసాయంత్రం తన చాంబరులో సంబందిత శాఖ అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించే పలు



శాఖల అధికారులకు విధులను అప్పగించడం జరిగిందన్నారు. అప్పగించిన విధులను ఆయా శాఖల అధికారులు పటిష్టంగా నిర్వహిస్తు సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకు ఎం బాలగంగాధర్ తిలక్, ఉద్యాన వన శాఖ సహాయ సంచాలకులు శైలజ తదితరులతో పాటు పలు శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా ఎంటర్‌టైన్‌మెంట్



మధురవాడః అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న మధురవాడలో ఎంటర్‌టైన్మెంట్ రంగం కూడా అదే రీతిగా అభివృద్ధి దిశగా ముందుకెళ్తుంది.

ఇందులో భాగంగా శుక్రవారం ఎస్టీ బిఎల్ సినీ వరల్డ్ పేరిట రెండు సినీ థియేటర్లు ప్రారంభమయ్యాయి .రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు వినయ విధేయ రామ చిత్రంతో ఈ థియేటర్లను ఉదయం 9:45 నిమిషాలకు రిమోట్ ద్వారా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు . శెరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ లో ఈ థియేటర్లను నిర్మించి ప్రజల ముందుకు తెచ్చినందు ఎస్టీ బిఎల్ సినీ వరల్డ్ యాజమాన్యాన్ని ,సిబ్బందిని మంత్రి గంటా అభినందించారు .ఈ ప్రాంతంలో ఈ థియేటర్లు మహా అద్భుతమని కితాబిచ్చారు
అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం తో మదురవాడ ప్రాంతానికి మరింత గుర్తింపు లభించింది.

అలా ఒక్కో రీతిలో తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకుని ముందుకెళ్తున్న ఈ ప్రాంతంలో నేడు ఎంటర్టైన్మెంట్ రంగంలో కూడా అడుగిడింది.

ఈ ప్రాంతంలో ఇప్పటి వరకు ఒక దుర్గా థియేటర్ పేరిట ఒక సినిమా హాలు మాత్రమే ఉండేది.విడుదలైన కొత్త సినిమాలు చూడాలంటే సిటీకి వెళ్లాలిసిన పరిస్థితి.ఇక ఆ పరిస్థితి ఉండదు ,ఇక్కడ ఎస్టీ బి ఎల్ సినీ వరల్డ్ పేరిట అత్యాధునిక పద్ధతుల్లో ప్రేక్షకులకు అనువుగా వుండే విధంగా రెండు థియేటర్లను నిర్మించారు.బయట చూసేందుకు ఎంత అందంగా,మోడరన్ గా ముస్తాబయి కనిపిస్తుందో,లోపల కూడా అంతకంటే అందంగా థియేటర్లను తీర్చిదిద్దారు.ఈ థియేటర్ల లుక్ చూసిన ప్రేక్షకులు కూడా సంభ్రమాశ్చ ర్యాలకు లోనయ్యారు.గత ఐదేళ్లతో పోల్చుకుంటే ఇక్కడి జనాభా కూడా రెండింతలు పెరిగింది.దీంతో ప్రేక్షకులు థియేటర్లకు పెద్ద ఎత్తున చేరుకొన్నారు . చైర్మన్ బాలాజీ మాట్లాడుతూ రూ.20 కోట్ల ప్రాజెక్టు విలువతో సుమారు 5 నెలల్లో ఈ థియేటర్లను నిర్మించడం జరిగిందని వెల్లడించారు.థియేటర్లతో పాటు ఫుడ్ కోర్ట్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మరో నెల రోజుల్లో షాపింగ్ మాల్, ప్లే జోన్,ఫుడ్ జోన్ లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.ట్రాఫిక్ కు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా 50 కార్లు, 200 బైక్ ల పార్కింగ్ కోసం సెల్లార్ ను సిద్ధం చేశామని పేర్కొన్నారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఎస్టీ బి ఎల్ సినీ వరల్డ్ ని నిర్మించామని తెలిపారు. చాలా మోడరన్ గా, అందరిని ఆకట్టుకునేలా తక్కువ కాల వ్యవధిలో నిర్మించడం జరిగిందన్నారు. మొత్తం 428 సీట్ల కెపాసిటీ తో రూపొందించిన థియేటర్లు ఖచ్చితంగా అందరిని ఆకట్టుకుంటాయన్నారు. ,.రు.75, 112, 200 రూపాయిల టికెట్ ధరలు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రంలో టీడీపీ నేతలు సోంబాబు, పిల్ల వెంకట రావు, సొంపాత్రుడు, మొళ్ళ లక్ష్మణ, ఇతర పార్టీ నాయకులూ, ఎస్టీ బిఎల్ సినీ వరల్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీతం 'వర్సిటీకి కొత్త డైరక్టర్ల నియామకం



సాగర్‌నగర్‌: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో రెండు కీలకమైన విభాగాలకు సీనియర్ ప్రొఫెసర్లను డైరక్టర్లుగా నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ ఉత్తర్వులు జారీచేశారు. విశ్వవిద్యాలయం అకాడమిక్ వ్యవహారాల విభాగం డైరక్టర్‌గా 16 సంవత్సరాల సుదీర్ఘ బోధనా అనుభవం గల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ వై.రాధిక శుక్రవారం బాద్యతలు స్వీకరించారు.

గీతం కన్సల్టెన్సీ, ప్రాజెక్టులు మరియు కొలాబరేషన్స్ విభాగం డైరక్టర్‌గా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.ఆర్.ఎస్. సత్యనారాయణ బాద్యతలు స్వీకరించారు.

పరిశ్రమలలో పనిచేసిన అనుభవంతో పాటు 24 సంవత్సరాలకు పైగా బోధన, పరిశోధన ద్వారా ప్రొఫెసర్ సత్య నారాయణ అంతర్జాతీయంగా పేరుపొందారు.

కాగా నూతన డైరక్టర్‌లుగా బాద్యతలు స్వీకరించిన సీనియర్ ప్రొఫెసర్‌లను గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, హైదరాబాద్ గీతం ప్రాంగణం ప్రో-వైస్ ఛాన్సలర్ ఎన్..శివప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ తదితరులు అభినందించారు.

# ఆకట్టుకున్న సంక్రాంతి వంటకాలు

రోలుగుంటః రోలుగుంట మండల కార్యాలయంలో ఎంపిడిఒ శచిదేవీ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా సంబరాల్లో భాగంగా ఐసిడిఎస్ వంటకాలు అందరిని ఆకట్టుకున్నాయి. వ్యవసాయ శాఖ అధికారి విజేత రైతులకు సేంద్రియ వ్యవసాయం పై అవగాహన కల్పించారు. పశు సంవర్ధక శాఖాధిఆరులు పాడి రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చంద్రమౌళి, తెలుగుదేశం నాయకులు గండి సింహాద్రి, మండల తహశీల్దార్ జాన్సన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెరకు రవాణాలో జాప్యంపై రైతులు ఆందోళన

రోలుగుంట : చెరకు తూనిక కేంద్రాల వద్ద రోజుల తరబడి బళ్ల, ట్రాక్టర్లు నిలిచిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు గవిరెడ్డి నానిబాబు మాట్లాడుతూ 24 గంటలకు ఒక లారీనిఏర్పాటు చేయడంతో కాటా వద్ద వారం రోజుల పాటు రైతులు తెచ్చిన చెరకు నిలిచి పోతుందన్నారు. దీని వల్ల టన్నుకు 300 కిలోల వరకు బరువు తగ్గుతుందని చెప్పారు.


ఈస్ట్ కోస్ట్ రైల్వే
ఇ-ప్రొక్యూరుమెంట్ సిస్టమ్
టెండరు ప్రకటన నం. PCMM/EP/2018-19/21, తేది. 08.01.2019
ఈ రైల్వేకు సంబంధించిన టెండర్లు ప్రచురించబడే మరియు టెండరు డాక్యుమెంట్లు లభించు భారతీయ రైల్వేల వెబ్‌సైట్: www.ireps.gov.inను చూడవలసినదిగ సప్లయిదారులను కోరుచున్నాము. ఆన్‌లైన్ ఆఫరు దాఖలు చేయుటకు కూడ ఈ సైట్ అనుమతిస్తుంది.
అందరు సప్లయి దారులు/విక్రయదారులు www.ireps.gov.in (వెండర్స్ లాగిన్) సందర్శించుట ద్వారా తమ బిల్లులను ఆన్‌లైనులో దాఖలు చేయవలసినదిగా కోరుచున్నము. సదరు బిల్లులను పరిశీలించి మరియు చెల్లింపు చేయుట కొరకు సిస్టమ్ లోనే అనుమతించబడతాయి.
ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్, భువనేశ్వర్
PR-427/I/18-19


## స్టడీమెటీరియల్ పంపిణీ

యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు హెచ్‌పిసిఎల్ యాజమాన్యం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి తెలిపారు. హెచ్‌పిసిఎల్ ఉద్యోగి ఆందోని రాజు వీటిని విద్యార్థులకు అందజేశారని ఆమె చెప్పారు. విద్యార్థులకు ప్రోత్సహిస్తూ స్టడీ మెటీరియల్ అందజేసిన యాజమాన్యానికి హెచ్‌ఎంతో పాటు స్థానిక నేత మళ్ల కొండబాబు, విద్యా కమిటీ చైర్మన్ ఆడారి రమణ కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో బిఏకె. కుమార్, వెంకట రమణ, అడిగర్ల రాం బాబు, ఒబిసి మోర్చ జిల్లా మీడియా కన్వీనర్ మెల్లి శివ రామకృష్ణ, కె.శివనారాయణ రాజు, కోట్ని రామస్వామి నాయుడు పాల్గొన్నారు.

# లాండ్ పూలింగ్‌కు ముందుకు వచ్చిన రైతులు

### ప్లాట్ల అభివృద్ధి వేగంగా చేస్తాం .. వి ఏం ఆర్ డి ఏ కమిషనర్ బసంత్ కుమార్



విశాఖపట్నంః భీమునిపట్నం మండలం కొత్తవలస గ్రామంలో శుక్రవారం లాండ్ పూలింగ్‌పై జరిగిన గ్రామ సభకు రైతులంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి సమ్మతిని తెలియజేశారు.

వి ఏం ఆర్ డి ఏ కమిషనర్ బసంత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కొత్తవలస గ్రామంలో 94.86 ఎకరాలను సమీకరించనున్నామని, రైతులు వారి అంగీకారాన్ని ఇచ్చేం దుకు ముందుకు రావాలని వి ఏం ఆర్ డి ఏ కమిషనర్ బసంత్ కుమార్ కోరారు.

32 మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ అంగీకారాన్ని తెలియ జేస్తూ ప్లాట్లను త్వరగా అభివృద్ధి చేసి ఇవ్వాలని కమిషనర్ ను కోరారు. వీరిలో 14 మంది అసైండ్ రైతులు కాగా, 18 మంది ఆక్రమిత దారులు. వీరు మాట్లాడుతూ భూమిని ఇచ్చేందుకు ఏ ఒక్కరికీ ఎలాంటి బభ్యంతరాలు లేవని తెలిపారు . సమీకరించిన భూమిని గృహ నిర్మాణాలకు అభివృద్ధి చేసి త్వరలోనే అందిస్తామని అన్నారు. ఈ గ్రామ సభ లో విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి తేజ్ భరత్, వి ఎం ఆర్ డి ఏ ఎస్టేట్ అధికారి మురళి ,తాసీల్దార్ ప్రసాద్ తదితర రెవెన్యూ అధికారులు, రైతులు పోల్గొన్నారు .

# ఈనెల 13 నుండి 15వరకు ఎరో స్పోర్ట్స్ ఫెస్టివల్



విశాఖపట్నం : శ్రీకాకుళం జిల్లా సీతంపేట ఐటిడిఎ పరిధిలో నెలకొల్పిన ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ నందు సంక్రాంతి సందర్భంగా ఈ నెల 13 నుండి 15వ తేదీ వరకు ఎరో స్పోర్ట్స్ ఫెస్టివల్‌ను నిర్వహించ నున్నట్లు సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తెలిపారు.

శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన జిల్లా సంయుక్త కలెక్టర్ జి.సృజన, జివియంసి కమి షనర్ హరినారాయణ్‌లతో కలిసి దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. గిరిజనులకు ఉపాధి కల్పించడంతో పాటు పర్యాటకులకు సాహసిక క్రీడలను పరి చయం చేసే ఉద్దేశంతో నెలకొల్పిన ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ విజయవంతమైందని తెలిపారు.ప్రస్తుతం 52మంది గిరిజనులు పనిచేస్తున్నారని, కార్తీక మాసం సందర్భంగా 8,600మంది పర్యాటకులు సందర్శించారని డిసెంబర్ నెలలో 30వేల మంది సందర్శించారని ఆయన తెలిపారు. విశాఖజిల్లా ప్రజలు కూడా ఈ పండుగ సందర్భంగా సందర్శించి విభిన్నమైన అనుభవాన్ని పొందాలని ఆయన కోరారు.

# గొలుగొండలో సంక్రాంతి సంబరాలు

గొలుగొండః మండల కేంద్రంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. కెజిబివి పాఠశాల విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పల్లెల్లో సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ముందుగా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ ఏడాది సంక్రాంతి పండుగ కానుకలు ముందుగా ప్రతీ ఒక్కరికి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.వి.సువర్ణరాజు, తహశీల్దార్ అంబేద్కర్, మండల స్థాయి అధికారులు, మహిళా నాయకులు లగుడు పద్మ పాల్గొన్నారు.

# పరవాడలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### ముఖ్య అతిథులుగా అవంతి, బండారు హాజరు



పరవాడ: మండల కేంద్రమైన పరవాడ జూనియర్ కాలేజి ప్రాంగణములో శుక్రవారము మండల ప్రత్యేకాధికారి సాంధ్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ముత్తంశెట్టి శ్రీనువాసురావు, స్దానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి హజరైన్నారు.

అనం తరము అతిథులు మాట్లడుతూ ప్రతి ఒక్కరూ అనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. బోగిబాగ్యాలు ఇచ్చేపండుగబోగిఅని ఈసందర్బంగాఅయన అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిపిమాసవరపు అప్పలనాయుడు,జడ్పిటిసి పైలజగన్నాదరావు, తహశీల్దార్ కె.వి.వి.శివ,ఎమ్ పిడిఒ కరుణా కుమారి, ఎమ్ ఇ ఒ సునీత, ఇఒఆర్ డి హేమ సుందర్ మరియు వివిద శాఖల అదికార్లు , తాజామాజీసర్పంచ్లు ,ఎంఎ టిసిలు తథితర్లు పోల్గోన్నారు.

## పలు గ్రామాల్లో మేలుకొలుపులు

రావికమతం : రావికమతంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మేలుకొలపు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామభక్తులతో పాటు కేబిపి.అగ్రహారం, మాడుగులలోని విజెపురం, బుడ్డిబంద గ్రామాల నుంచి వచ్చిన భక్తులు గీతాలు ఆలపించారు. ఐదేళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.


రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
కోటింగ్ నెం. ఆర్‌పివైపి/ఆర్‌సి/17-18/253(ఎ)
1. ఎన్‌డి(వి) వద్ద ఒక సంవత్సర కాలం పాటు రేటు కాంట్రాక్టుపై భారి చెట్లు/మొక్కలు క్లియరెన్స్/పీకి వేయుట, చెట్ల ట్రిమ్మింగు మరియు ఎండిన/పడిపోయిన చెట్లు కోయుట/తీసివేయుటకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద రూ. 69,000/-లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు "ఎమ్‌వైపి" అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 26 జనవరి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.
davp 10702/11/0191/1819 డిజిఎమ్ (ఆర్‌పి)


# విభజన హామీలు అమలుకాక దివాలా దారిన రాష్ట్రం

- బిజేపిని బలపరిచి రాష్ట్రాన్ని దెబ్బతీసిన చంద్రబాబు
- వ్యవసాయం, పరిశ్రమల్లో ఉపాధి క్షీణత
- జనసేన, సిపిఎం, సిపిఐతో రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు



విశాఖపట్నంః విభజన సందర్భంగా కేంద్రంలోని బిజేపి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కాక రాష్ట్రం దివాలా తీసిందని, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు బిజేపిని బలపరిచి రాష్ట్రాన్ని దెబ్బతీశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పిమధు ఎద్దేవా చేశారు. విశాఖలో శుక్రవారం జగదాంబ సిపిఎం కార్యాలయం (ఎన్‌పిఆర్ భవన్)లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మధు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా రాష్ట్రానికి 11 కేంద్ర విద్యాసంస్థల హామీని ఇచ్చి ఉల్లంఘించిందన్నారు. ఇవి పూర్తికావాలంటే 30 ఏళ్లు పడుతుందన్నారు. విశాఖ రైల్వే డివిజన్ ఆదాయం అధికంగా ఉన్నా జోన్ ఇచ్చేందుకు కేంద్రం కుంటిసాకులు చెబుతూ మొండిచెయ్యి చూపుతోందన్నారు. కడపకు స్టీల్‌ప్లాంట్, అనంతపురం సెంట్రల్ యూనివర్శిటీ విషయంలోనూ ఇదే ధోరణి చూపుతోందన్నారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రజలు బందీ అయ్యారని వీరిని బయటకు తెచ్చేందుకై జనసేన, సిపిఎం, సిపిఐ మూడు పార్టీలు కలిసి రాష్ట్రంలో నూతన రాజకీయ ప్రత్యామ్నాయానికి కృషిచేస్తున్నామని అన్నారు. దేశంలో రైతాంగ సంక్షోభం నెలకొందని తక్షణం పార్లమెంట్‌లో చట్టం చేసి రుణమాఫీ చేయాలని మధు డిమాండ్ చేశారు. విశాఖలో గడచిన నాలుగేళ్లలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయని రూ.20వేల కోట్ల భూ కుంభకోణం జరగ్గా రూ.2వేల కోట్లకు అధికార పార్టీ కుదించే యత్నాలకు దిగిందన్నారు. విశాఖ జిల్లా అనకాపల్లిలో బెల్లం దేశంలోనే ప్రసిద్ధమైనదని చంద్రబాబు ప్రభుత్వం గుజరాత్ నుంచి అధికర ధర కేజి రూ.49లకు కొని ఏపిలో రేషన్‌షాపులకు బెల్లం తీసుకొచ్చి చంద్రన్న కానుకలివ్వడం తగని పనన్నారు. విశాఖలో సివిల్ సొసైటీ ఒకటి త్వరలో ఏర్పాటు చేస్తామని విశాఖ నగరంలో ప్రజా సమస్యలపై విశాల ప్రాతిపదికన సమస్యలపై దాంట్లో చర్చించి పోరాటాలు చేస్తామన్నారు. పార్లమెంట్‌లో చేసిన రైల్వేజోన్ విశాఖకు చట్టాన్ని ఎందుకు అడగడం లేదంటూ మధు ప్రశ్నించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు సిహెచ్‌నరసింగరావు, గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి డా.బి.గంగారావు పాల్గొన్నారు.

# సంక్రాంతి సెలవుల దృష్ట్యా శనివారం సినిమా రద్దు

### వి ఏం ఆర్ డి ఏ కమిషనర్ బసంత్ కుమార్

విశాఖపట్నం: సంక్రాంతికి పాఠశాలలన్నిటికి సెలవులు ప్రకటించిన దృష్ట్యా ఈ శనివారం 12వ తేదీన వి ఏం ఆర్ డి ఏ బాలల ప్రాంగణంలో చలన చిత్ర ప్రదర్శనను రద్దు చేస్తున్నట్లు కమిషనర్ బసంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు .పిల్లలంతా సంక్రాంతి సెలవులకు తమ స్వగ్రామాలకు వెళ్ళిపోయినందున ఈ వారం చలన చిత్ర ప్రదర్శనను నిలిపి వేస్తున్నామని, తదుపరి వారం నుండి యధావిధిగా ప్రదర్శన వుంటుందని అన్నారు.


రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
కోటింగ్ నెం. ఆర్‌పివైపి/ఎస్‌ఇఆర్/18-19/023
1. ఎన్‌డి(వి) వద్ద ఎమ్‌వైఎస్ విభాగము కొరకు ఒక సంవత్సర కాలం పాటు మొబైల్ క్రేన్స్ ఆర్టిక్యులేటెడ్ బూమ్స్ మరియు ఫోర్క్ లిఫ్టులు ఆపరేషన్ల కొరకు 07 నెం.లు ఆపరేటర్లు మరియు 07 నెం.లు హెల్పర్లు సేవలను అద్దెకు తీసుకునేందుకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద రూ. 95,400/-లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ప్రి-బిడ్డు సమావేశం: ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 18 జనవరి 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు "ఎమ్‌వైపి" అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 02 ఫిబ్రవరి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.
davp 10702/11/0182/1819 డిజిఎమ్ (ఆర్‌పి)



రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
కోటింగ్ నెం. ఆర్‌పివైపి/ఎస్‌ఇఆర్/18-19/018
1. ఎన్‌డి(వి) వద్ద వైఎస్ విభాగము కొరకు ఒక సంవత్సర కాలం పాటు సహకార సేవలు (మెటిరియల్ హ్యాండిల్ చేయువారు) అద్దె కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద రూ. 84,500/-లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ప్రి-బిడ్డు సమావేశం: ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 18 జనవరి 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు "ఎమ్‌వైపి" అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 31 జనవరి 19 (1400 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.
davp 10702/11/0181/1819 డిజిఎమ్ (ఆర్‌పి)

# విజయభాను

## సంపాదకీయం

## రిజర్వేషన్ ఫలాలు

సాధారణ ఎన్నికల ముంగిట కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. అగ్రవర్ణ నిరుపేదలకు విద్య, ఉద్యోగావకాశాల్లో పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం పొందింది. నిజానికి ఈ పది శాతం రిజర్వేషన్లు అగ్రవర్ణాల్లోని పేదల కోసమనే వివరణ ఆ బిల్లులో లేదు. సమాజంలోని నిరుపేద వర్గాల కు విద్య, ఉద్యోగావకాశాల్లో అవకాశాల కోసమని వివరించింది. ఎంతోకాలంగా అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు అవసరమన్న వాదం బలంగా ఉన్నది. ఎట్టకేలకు ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై, సమయ సందర్భాలపై ఎన్ని విమర్శలున్నా అన్ని రాజకీయపార్టీలు సమర్థించ టం గమనార్హం. రాజ్యాంగం ప్రకారం తరతరాలుగా సామాజికంగా వివక్ష, అణిచివేతలకు గురవుతున్న వర్గాలకు మాత్రమే రిజర్వేషన్లు పొందే అవకాశం ఉన్నది. మౌలికంగా రాజ్యాంగపరంగా రిజర్వేషన్ విధాన స్ఫూర్తి అదే. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక వెనుకబాటుతనం, పేదరికం ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతున్నది. ఇది రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమని ఎవరైనా కోర్టు మెట్లెక్కితే ఎంత మేరకు నిలుస్తుందనే సందేహం ఉన్నది. మరోవైపు ఈ పది శాతం రిజర్వేషన్ల పెంపుతో మొత్తం రిజర్వేషన్ల కోటా యాభై శాతానికి మించిపోతున్నది. గతం లో సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా చూస్తే రిజర్వేషన్లు యాభై శాతానికి మించరాదు. ఈ విధమైన రాజ్యాంగపరమైన అవరోధాలు అధిగమించి సమాజంలోని నిరుపేద వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందాల్సిన అవసరం ఉన్నదన్నది కూడా సామాజిక అవసరంగా గుర్తించాలి. పీవీ ప్రధానిగా ఉన్న కాలంలో కూడా అగ్రవర్ణాల పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించాలని తలపెట్టారు. కానీ ఆ పెంపుదలతో రిజర్వే షన్ల శాతం యాభైకి మించిపోతున్నదని, ఇది రాజ్యాంగస్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడు సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దీంతో అగ్రవర్ణాల పేదల రిజర్వేషన్ల అంశం అటకెక్కింది. ఆ తర్వాత మరెవరూ అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లు అన్న అంశాన్ని ముట్టుకోవటానికి సాహసించలేదు. కాలక్రమంలో అనేక రాష్ట్రాల్లో అగ్రవర్ణా ల పేదలకు రిజర్వేషన్లు కావాలనే ఉద్యమాలు ముందుకువచ్చాయి. గుజరాత్, మధ్యప్రదేశ్, హర్యానా, యూపీ రాష్ట్రాల్లో అగ్రవర్ణాల్లోని పేదలకు రిజర్వేషన్లు కావాలని పెద్ద ఎత్తున ఉద్యమించారు. మొత్తంగా రిజర్వేషన్ల కొనసాగింపుపై కూడా మౌలికంగా విధానపరమైన చర్చలు తెరమీదికి వచ్చాయి. మరోవైపు గత కొంత కాలంగా దేశంలో మోదీ నేత ృత్వంలోని బీజేపీకి ఎదురుగాలి వీస్తున్నది. ఈ మధ్య జరిగిన రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో బీజేపీ పరాజయం పాలయ్యింది. మరికొన్ని నెలల్లో సాధారణ ఎన్నికలు రాబోతున్న పరిస్థితుల్లో ఈ రిజర్వేషన్ల ఆసరాతో మరోసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని మోదీ చూస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాజకీయాలు అటుంచి దశాబ్దాలుగా కొన్ని సామాజిక వర్గాలు ఆకాంక్షిస్తున్న అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు కల్పించటం సామాజిక ఆందోళనల ప్రతిఫలనంగా చెప్పుకోవచ్చు. అగ్రవర్ణాల్లోని నిరుపేదలు కులపరమైన రిజర్వేషన్లపై వ్యక్తపరుస్తున్న వ్యతిరేకతలు, ఈర్ష్యాద్వేషాలు సమసిపోవటానికి ఈ పదిశాతం రిజర్వేషన్లు భూమిక అవుతాయనటంలో సందేహం లేదు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పది శాతం రిజర్వేషన్లు కేవలం అగ్రవర్ణాల పేదలకు మాత్రమేన ని అర్థం కాదు. సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిపోయిన నిరుపేద వర్గాలన్నీ ఈ రిజర్వేషన్ ఫలాలను పొందవచ్చు. కులాలు, మతాలకతీతంగా ఈ పెరిగిన పది శాతం రిజర్వేషన్ ఫలాలను అనుభవించవచ్చు. అయితే కేంద్రం తలపెట్టిన పది శాతం రిజర్వేషన్ల పెంపుదల ఆచరణలోకి రావాలంటే, రాజ్యాంగ సవరణ చేసినందున న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకపోవచ్చు అని కేంద్రం అంటున్నది. ఇదే సందర్భంగా ఇప్పటిదాకా 27 శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్న బీసీలు తమ రిజర్వేషన్ జనాభాకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించినప్పుడే అన్నివర్గాలకు సమన్యాయం దక్కుతుందన్న వాదనలూ బలం పుంజుకుంటున్నాయి. అయితే ఈ రిజర్వేషన్ బిల్లు ఆచరణలోకి వచ్చి, ఫలా లు పొందటానికి మరికొంత కాలం పట్టవచ్చు. సరళీకరణ, నూతన ఆర్థిక విధానాలు, ప్రైవేటీకరణ నేపథ్యంలో అందివచ్చిన ఉద్యోగావకాశాల నేపథ్యంలో గత రెండు మూడు దశాబ్దాలుగా రిజర్వేషన్ల సమస్య అంత తీవ్రంగా ముందుకురాలేదు. కానీ మునుముందు నిరుద్యోగ సమస్య తీవ్రమవుతున్న సందర్భంలో ప్రభుత్వాలు రిజర్వేషన్లు, కోటాలతో కాలం వెల్లబుచ్చటం శ్రేయస్కరం కాదు.

### పారిశ్రామిక ప్రాంతంలోని

## పలు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



మల్కాపురం(ములగాడ) : మల్కాపురం 48వ వార్డు వెంకన్నపాలెంలో ఉన్న విజ్ఞాన్ టాలెంట్ స్కూల్‌లో శుక్రవా రం పాఠశాల విద్యార్థులతో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సంక్రాంతి సంబంరాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, విద్యతో పాటు తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆంధ్రాబ్యాంకు మేనేజర్ రవికుమార్ పాల్గొని, విద్యార్థులు వేసిన రంగవల్లికలను తిలకించి, చిన్నారులు చేసిన డ్యాన్సులు, ఆటపాటలు, అలాగే చిన్న పిల్లలకు భోగి పళ్ళు వేసి ఆశీర్వదించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కూడా అందజేశారు. ఇదే తరహాలో స్థానిక 46వవార్డు పిలకవానిపాలెం అమర్ స్కూల్‌లో డైరెక్టర్ ఎ సుదేవం వు ఆధ్వర్యంలో కూడా సంక్రాంతి సంబంరాలు ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ ఆవరణ విద్యార్థులు వేసిన ముగ్గులు, పలు సాంస్కతిక కార్యక్రమాలు ఆద్యాంతం అలరించాయి.

ఈ కార్యక్రమంలో ప్రధానఉపాధ్యయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ప్రపంచ గురుపూజోత్సవములు

### అధిక సంఖ్యలో పాల్గొన్న విదేశీయులు



సింహాచలం :కొండదిగువున దేవస్థానంకు చెందిన నృసింహ సదన్ లో 58 వ అంతర్జాతీయ గురుపూజ మహోత్సవములు ఘనంగా ప్రారంభమయ్యాయి. జగద్గురు పీఠం మాస్టర్ పార్వతి కుమార్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరగనున్నాయి. ఈ గురుపూజా మహోత్సవము లకు ప్రపంచ దేశాలనుండి విదేశీయులు అధికంగా పాల్గొన్నారు. భారతదేశ సంస్కృతీ సంప్రదాయాల పట్ల ఆకర్షితులై మన కట్టు, బొట్టు సాంప్రదాయాలను ఆచరిస్తూ ఈ గురుపూజల్లో పాల్గొనడం విశేషం.

ఈ మూడురోజులు కుంకుమ పూజలు, అక్షరా భ్యాసాలు, ఉపనయనాల్లో పాల్గొని ఈ పూజలు నిర్వహిస్తుంటారు. మొదటి రోజు పూజల్లో గోదాదేవి కళ్యాణ పుస్తకాన్ని ఆవిష్కరించి దాని విశిష్టతను భక్తులకు తెలియజేశారు. సభ జరిగే ప్రాంగణం వద్ద వ్యవస్థాపకుడు మాస్టర్ ఈకె రచించిన రచనలను ముద్రించి పుస్తకాల రూపంలో అందజేస్తున్నారు. ఈ మహోత్సవాలకు ప్రపంచ నలుమూలలనుండి వేదేశీయు లతోపాటు అధికసంఖ్యలో భారతీయులు పాల్గొన్నారు.

### ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు

## 10శాతం రిజర్వేషన్ పై హర్షం



మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : బిజెపి ఒబిసి మోర్చ నర్సీపట్నం అర్బన్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సీపట్నం ప్రశాంతినగర్ నలందా స్కూల్ పక్కన ఒబిసి మోర్చ అర్బన్ అధ్యక్షుల కె.కామేశ్వరరావు అధ్యక్షతన ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10శాతం రిజర్వేషన్ కల్పించినందుకు గాను దేశ ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి.రామరాజు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని గత ప్రభుత్వాలు ప్రైవేటు బిల్లులు 21 సార్లు తిరస్కరణ చేశా యని, అయితే బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇబిసి 10శాతం బిల్లు అత్యధిక మెజార్టీతో ఆమోదం పొంది దేశం మొత్తం గర్వించదగ్గ నిర్ణయాన్ని ఒప్పించి మెప్పించిన ఘనత దక్కిందన్నారు. ఒబిసి దేశంలో 64శాతం ఉంటే వారికి 27శాతం రిజర్వేషన్లు కల్పించగా, 25శాతం ఒసిలు ఉన్నటు వంటి వారికి 10శాతం రిజర్వేషన్లు కల్పిండం అనే మంచి పరిణామమన్నారు. ఒబిసి, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన రిజర్వే షన్‌కి ఎటువంటి తగ్గింపులు లేకుండా ఓపెన్ కేటగిరిలో ఉన్న 10శాతం తీసుకువచ్చి ఇవ్వడం గర్వ కారణమన్నారు.

## నిష్కళంక నేత లాల్‌బహదూర్ : లోక్‌సత్తా అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ



విజయనగరం: లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబర, నిష్కళంక నాయకుడు అని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. శాస్త్రి వర్ధంతిని పురస్కరించుకుని అలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 ఆధ్వర్యంలో గురజాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని శాస్త్రి చిత్రపటానికి పూల మాల వేసి అంజలి ఘటించి మాట్లాడుతూ లాల్ బహదూర్ శాస్త్రి మాలిన్యమెరుగని మహనీయుడు అని, గొప్ప రాజనీతిజ్ఞుడు అని, స్వాతంత్ర్య ఉద్య మంలో చురుగ్గా పాల్గొనడమే కాక జై జవాన్, జై కిసన్ అనే నినాదంతో భారతీయుల గుండెల్లో శాశ్వతస్థానాన్ని సంపాదించారని, నేటి యువత శాస్త్రిని స్ఫూర్తిగా తీసుకోవాలనిసూచించారు.

### కవి సమయం

## గీతార్థం యిదిగో

- గీత ఒక కల్ప వృక్షము
- అది శ్రీ కృష్ణునిచే నాటబడినది
- వ్యాసునిచే పెంచబడినది
- ఉపనిషత్తులు దాని విత్తనములు
- జ్ఞాన ప్రభోదమే దాని అంకురం
- వివిధ శాస్త్ర రహస్యములు దాని కొమ్మలు
- విషయ విరక్తి, సహనము దాని చిగుళ్లు
- పరమాత్మ యొక్క పద్మముల పాద పద్మముల యందు
- భక్తియే దాని పుష్ప సుగంధం
- మోక్షమే దాని ఫలం
- నీవు దేవునివైపు ఒక అడుగు వేసినచో
- దైవం నీ వైపు పది అడుగులు వేయును
- నీ కర్తవ్యం నీవు చిత్తశుద్ధితో చేసినచో
- దైవం నీవు పొందవలసిన ఫలితం కన్న ఎక్కువే యిచ్చును
- కొండ గుహలోనికి వెళ్లి అది పలుకలేదే అని తలంపకుము
- నీవు ధ్వని చేయి - అది ప్రతధ్వని చేయును
- ధనముతో వస్తువులను కొనగలము
- కాని మనఃశాంతిని కొనలేము
- ప్రలోభాలకు లొంగని మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

... కవితా రచన
శ్రీ స్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : షష్టి సా.5.39; ఉత్తరాభాద్ర పూర్తి, పవ.వ.4.35ల 5.29.

శనివారం 12-01-2019

a **మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

b **వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయు నపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది.

c **మిథునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. విద్యార్థి నులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

d **కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆల యాలను సందర్శిస్తారు.

e **సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

f **కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

g **తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

h **వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగుతాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

i **ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్ధుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడతాయి.

j **మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

k **కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగుతున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూలమవుతాయి.

L **మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభావం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

### సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్య వంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామచంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించి నయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమానమైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన



వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

### పునః ప్రారంభమైన
# వేంకటేశ్వర థియేటర్



అనకాపల్లి : పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ శుక్రవారం పునం ప్రారంభమైంది. ఆదునీకరణ పనుల అనంతరం శుక్రవారం ఎమ్మెల్యే చేతులుమీదుగా థియేటర్‌ను ప్రారంభించారు. మొదట ప్రదర్శనగా చిరంజీవి తనయుడు రామచరణ్ నటించిన వినయ విధేయ రామ సినిమాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు థియేటర్ యజమానులు మళ్ల వెంకటరావు, భీమరశెట్టి శ్రీనివాసరావు, తెలుగుదేశంపార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, కోరిబిల్లి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ప్రత్యేక సేవా శిబిరం



మధురవాడ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కొరకు వాలంటీర్ల ప్రత్యేక సేవ శిబిరాన్ని ఈ నెల 5 వ తారీకు నుండి 11 వరకు బక్కన్నపాలెం గ్రామంలో నిర్వహించి శుక్రవారం ముగింపు కార్యక్రమం కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే సేవ దృక్పథం అలవర్చుకోవాలని, ఈ ప్రోగ్రాంల వలన మరింత సేవ దృక్పథం పెరుగుతుందని ఆశిస్తున్నారు. అనంతరం సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.పాత్రుడు, జిల్లా కోఆర్డినేటర్ భాగ్య లక్ష్మి, రాజాబాబు, జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ సంజయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చలపతి స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



చలపతి స్కూల్‌లో వివిధ వేషధారణలతో వున్న విద్యార్థులు

సబ్బవరం : సబ్బవరం మండల కేంద్రంలోని చలపతి స్కూల్‌లో సంక్రాంతి పురస్కరించుకుని శుక్రవారం చలపతి స్కూల్ ప్రిన్సిపాల్ బి.కుమార్‌స్వామి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు నూతన వస్త్రాలతో ధరించి ఆట, పాటలతో భోగిమంటలు, బొమ్మల కొలువులు, హరిదాసు, సోదమ్మలు, గంగిరెద్దులు తదితర వేషధారణలతో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అవార్డు గ్రహీతకు అమాత్యుల సన్మానం

విజయనగరం: జిల్లాకు 2018లో మూడు జాతీయ అవార్డులు, ఒక అంతర్జాతీయ అవార్డు వచ్చినందుకు జిల్లా కలెక్టర్ డా. ఎంజహరిజవహర్‌లాల్‌ను సుజయ్ కృష్ణ రంగారావు, ఎం.పి. పి.అశోక్ గజపతిరాజు, డా.శోభాస్వాతిరాణి ఘనంగా సన్మానించారు.

# రాష్ట్రం అన్నింటా ముందుంది: మంత్రి సుజయ్‌కృష్ణ



విజయనగరం: సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్రం ముందంజులో ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ శాఖామాత్యులు ఆర్.వి.సుజయ్ కృష్ణ రంగారావు తెలిపారు. శుక్రవారం జామి మండల కేంద్రంలో జెడ్పీ హైస్కూల్ లో జరిగిన జన్మభూమి, మా-వూరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రేషన్ కార్డులకు అర్హులైన వారందరికీ కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పనలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో తారురోడ్డు నిర్మించేందుకు 350 కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు. ఇంటింటి కొళాయి ఏర్పాటుకు 195 కోట్లు మంజూరుచేశామన్నారు. జామి అగ్రహారంకు సంబంధించిన ఉన్న ఇనాం భూముల సమస్య పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. పార్ల మెంటు సభ్యులు పి.అశోక్ గజపతిరాజు మాట్లా డుతూ ఈ నాలుగేళ్ళలో ప్రభుత్వానికి 640 అవార్డులు వచ్చాయని తెలిపారు. అందులో 210 కేంద్రం ఇచ్చిందని ప్రభుత్వ పనితీరుకు ఇదర్శనం ఇదే అన్నారు. వెనుకబడిన జిల్లాలకు మంజూరు చేసిన 350 కోట్ల రూపాయలు మళ్ళీ కేంద్రం వెనక్కు తీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్‌డా.శోభా స్వాతిరాణి మాట్లాడుతూ గత ఐదు జన్మభూమిల్లో వచ్చిన 20వేల దరఖాస్తుల్లో 90 శాతం నెరవేర్చామని చెప్పారు.

తదుపరి రాయన్నవలస నుండి లొట్లపల్లి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, గజపతినగరం ఎమ్మెల్యే డా.కె.ఎ.నాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పింఛను సొమ్ము పదిరెట్లు పెంచిన ఘనత చంద్రబాబుదే

## - ఎంపీపీ చిన్నయ్యమ్మ



మాట్లాడుతున్న సూర్యనారాయణ

మాకవరపాలెం ; గత కాంగ్రెసు పార్టీ హయాంలో ఇచ్చిన పింఛన్లు, పింఛను సొమ్మును పదిరెట్లు పెంచిన ఘనత కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీకే దక్కు తుందని మండల తెదేపా అధ్యక్షులు రుత్తల శేషుకుమార్, విశాఖడెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ అన్నారు. మాకవరపాలెం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ అధ్యక్షతన సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ వృద్ధాప్య, వితంతు పింఛన్లను సొమ్మును పదిరెట్లు పెంచి ప్రతీ ఇంటికీ పెద్దకొడుకుగా ఉంటాన్న మాటను ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారన్నారు. ఫిభ్రవరి నుంచి పెంచిన సొమ్మును లబ్ధిదారులకు అందిస్తున్నట్లు శేషుకుమార్ తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతోనే ప్రతీ ఏటా చంద్రన్న సంక్రాంతి కానుకలను ఉచితంగా అందిస్తున్నట్లు ఎంపీపీ చిన్నయ్యమ్మ అన్నారు. పలు సంక్షేమ పథకాల నిర్వాహణకు ఇబ్బందులున్నా ఎక్కడా లోటు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజ లంతా అండగా నిలబడి, మళ్లీ గెలిపించాలని జన్మభూమి కమిటీ సభ్యులు దుబాసి గిరి అన్నారు.



వజ్రగడలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.వి.శ్రీనివాస కుమార్, ఎంపీడీవో ఎం.ఉదయశ్రీ, గిడుతూరు ఎంపీటీసీ శీరంరెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భోగి మంటలు వేసిన అధికారులు, పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ముగ్గుల పోటీలను తిలకించి బహుమతులు అందించారు. మండలంలోని వజ్రగడలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.

# 32 వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం నాటికి 32 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ సంపతి పురం మాజీ సర్పంచ్ నంబారు శ్రీను తన కుటుంబ సభ్యుల పేర్లను నకిలీ లబ్ధిదారులుగా తయారు చేసి ఆ పేర్లతో సుమారు రెండు కోట్ల రూపాయలు కాజేయడానికి ప్రయత్నం చేస్తే దాన్ని జనసేన పార్టీ అడ్డగించిందన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణ ఏం చేశారో తెలియదు కానీ మొత్తం పరిహారాన్ని ఇవ్వకుండా భూములు సేకరించడానికి చర్యలు తీసుకోవడంతో దీక్షలకు దిగామన్నారు. ఎన్ని సార్లు ఆందోళనలు చేసినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పరిహారం అందే వరకు ఎన్ని రోజులైనా దీక్షలు కొనసాగుతూనే ఉంటాయని చెప్పారు. ప్రభుత్వం వెంటనే దిగవచ్చి రైతులకు పరిహారం చెల్లించాలని సీతారాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, జగదీష్, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, భరణికాన ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్యానికి 'రక్ష' : ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : బాలికల ఆరోగ్యానికి 'రక్ష'ణ అందించడానికి ప్రభుత్వం 'రక్ష' పథకం ద్వారా ఉచితంగా శానిటరీ నాప్‌కిన్ అందజేస్తుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలియజేశారు. యుక్త వయస్సులో బాలికలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యానికి అదే రక్షగా నిలుస్తుందని వివరించారు. విశాఖ దక్షిణం 26వవార్డు, ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల బాలికలకు శానిటరీ నాప్‌కిన్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతీ నెల పాఠశాలలో వీటిని ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. నిరుపేద మహిళల కోసం రేషన్ డిపోల్లో సబ్సీడీతో వీటిని అందజేస్తున్నట్లు వివరించారు. అందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాస్, నాగమణి, చిట్టిబాబు, బుచ్చా రాములెడ్డి, బాపూ ఆనంద్, హనీఫ్, సూర్యనారాయణ, కొల్లి సింహాచలం, గరికిన ప్రతాప్, గనగళ్ల రామరాజు పాల్గొన్నారు.

### బెదిరింపులకు దిగిన
# వ్యక్తులపై ఫిర్యాదు



అనకాపల్లి : అనకాపల్లి మండలం తమ్మయ్యపేటలో జనసేన పార్టీ ప్రచారం నిర్వహిస్తున్న డీజే వాహనం డ్రైవర్ మోసూరి నవీన్ పై అదే గ్రామానికి చెందిన దాకారపు శ్రీను, దాకారపు గణేష్ అనే ఇద్దరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారని నవీన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. తన పని తాను చేసుకుంటుండగా వాహనం అడ్డగించి, పెట్రోలు పోసి తగలబెడతామని బెదిరించినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి వల్ల తనకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.గోపాల్ రెడ్డి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కె.గోపాల్‌రెడ్డి

విశాఖపట్నం : సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్, ఉత్తర నియజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.గోపాల్ రెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాల సందర్భంగా 31, 33వ వార్డులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలకు శుక్రవారం వార్డు కార్యాలయం వద్ద బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో నేటి తరం వారు నాటి సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోకూడదని ఇటువంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. ఐదేళ్లుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఈ ఏడాది కూడా కొనసాగించా మన్నారు. ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వేదికగా ఈ కార్యక్రమాలు చేయడం ప్రజలతో మమేకం కావాలనే దృక్పథంతో చేపట్టామని తద్వారా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. గత ఆరేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్థానిక సమస్యలను కూడా అధికారుల సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తుండడంతో వార్డులో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుందని అన్నారు. పోటీలో ప్రథమ విజేత సదరం పార్వతికి రూ. 1016, ద్వితీయ విజేత బి.భానుమతికి రూ. 516, తృతీయ విజేత బి.ప్రమీలకి రూ. 216 బహుమతిగా అందజేయడంతో పాటు 25 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలు రవణమ్మ, బి.బంగారమ్మ, నాగల రవణమ్మ, పి.సింహాచలం, కె.లక్ష్మి, తదితర వార్డు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మార్కెట్‌లో 110 నియోన్ బైక్

విజయనగరం: దేశంలోనే మొటట్టమొదటి 100 సిసి బైక్ ప్లాటిన కంఫర్ట్‌టెక్ విజయనగరం కృష్ణ బజాజ్ షోరూం ప్రారంభించింది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న 150తో ఏవిధంగా తీసిపోని రీతిలో గతకల రోడ్డులో కూడా కుదుపులు లేకుండా అప్‌గ్రేడ్ మెథడ్‌తో తయారుచేయడం జరిగిందని కంపెనీ ఇంజనీర్లు పి.వి.ఎస్.రవి కిరణ్ ఆర్.ఎం శ్రీనివాసరాజు, చేతన్ తెలి పారు. ఈ మేరకు బైక్‌ను ప్రారంభించి ట్రైల్ రన్ చేయించారు.






**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute. No. 93 / 2018**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Anakapalli Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri.S.Chilakamma & Others ...Opponents**
**OP-2: Mandiyaguru Apparao, S/o.Ramana, Hindu, Aged 46 years, R/o.D.No.7-115, R.H. Quarters, Lochilaputtu, Paderu, Visakhapatnam.(Proper: Chintalaveedhi (Village), Paderu (Mandal), Visakhapatnam (Dist).**
**OP-3: Ganjai Gennu, S/o.Chinnalu, Hindu, Aged 40 years, R/o.D.No.1-59, Dumbriguda (Village, Post & Mandal), Visakhapatnam (District)**
**OP-4: Mandyaguru Sreenivas, S/o. Sriramulu, Hindu, Aged 35 years, R/o. D.No.50-A, Dumbriguda (Village, Post & Mandal), Visakhapatnam (District).**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **07-02-2019** at 11.00 A.M in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 07-02-2019**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute. No. 141 / 2018**

BETWEEN:
M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,
Anakapalli Branch, Visakhapatnam ... Disputant
AND
Sri. N.Sankara Rao & Others ...Opponents
**OP-2:** Nyayapati Raja Subba Rao, S/o. Sundara Sita Ramaswamy, Hindu, Aged 53 years, R/o.D.No.49-44-16 B/1, 1st Floor, Krishna Nagar, Akkayyapalem, Visakhapatnam.
**OP-3:** Naredla Venkata Seshadri, S/o. Rajarao, Hindu, Aged 61 years, R/o.D.No.39-11-16/4, GF-3, Ispat Towers, Murali Nagar, Visakhapatnam.
**OP-4:** Kuna Venkata Ramana Murthy, S/o. Apparao, Hindu, Aged 53 years, R/o. D.No.35-1-76/2, Golla Kancharapalem, Division No.39, 35-1-3 to 35-5-38/5, Kancharapalem, Visakhapatnam.

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **31-01-2019** at 11.00 A.M in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

Adjournment Date : **31-01-2019**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

**IN THE HONOURABLE COURT OF THE IIND ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**

**O.S.No.244/2014**

Between:
Gude Venkata Satyanarayana ...Plaintiff
And:
Neeli Vara Lakshmi & Anr ...Defendant

**NOTICE**

To
Neeli Varalakshmi, W/o.Nehru Kumar, Hindu, D/No.49-3-1, Lalitha Nagar, Sankaramatam Road, Visakhapatnam.

Please take notice that the above named Plaintiff has instituted the above case against you and the same stands posted to **30-1-2019** for your appearance, on that day at **10-30 A.M.** You should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**PERLA NOOKA RAJU**
**Advocate**
**Visakhapatnam.**
**Cell No: 9701024046.**

## PUBLIC NOTICE

**Dated: 11-1-2019**

I Penumatsa Suryanarayana Raju, S/o.late P.Lakshmipathi Raju, hindu, aged about 79 years, senior citizen, OCC: Rtd in Raasi cements, Residing at Sarath Sarath Sankalpa paradise, flot 402, car shad P.M.Palem, Visakhapatnam-47.

I submits that recently I shifted my house on 11-12-2018 at Pothinamalayyapalem at Madhurawada, Visakhapatnam at that time I lost my original sale deed land document no:1415/2005 registered at shamsabad sub-registrar office Hyderabad situated at Village: Inmulnarva plot: 100, survey no: 428/A, 428/E, 429/A2, 429/A3, Bounded as : north 40 feet road, South: P.No.101, East:P.no.95, West:33 feet Road, the said document is very essential to me.

My humbly request and prays to the public anybody traced out my above said original sale document, please call to me my mobile number.

**This my address**
**Penumatsa Suryanarayana Raju,**
**S/o.late P.Lakshmipathi Raju,**
**Hindu, aged about 79 years, senior citizen,**
**occ:Rtd in Raasi cements, Residing at Sarath Sarath Sankalpa paradise flot 402, car shad, P.M.Palem,**
**Visakhapatnam-47. Phone: 8096961126.**

## విజయం స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



మధురవాడ: విజయం స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి . ప్రినిసిపాల్ డా. కె. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకులలో పళ్ళెఅందాలు పట్టణంవాసులకు తెలిపే విధంగా అందమైన రంగవల్లులు పచ్చని తోరణాలు నడుమ పంతగులు, పల్లెగూడుసులు ,ఎడ్లబండ్లు మొదలుగొన్నవి ఆకట్టుకొన్నాయి . అందంగా అలంకరించిన బొమ్మలకొలువు ప్రత్యేకాకర్షణగ నిలిచింది.

కార్యక్రంలో భాగంగా భోగిమంటలు వేసి విద్యార్ధులు ఉత్సహంగా సంక్రాంతి పాటలకు నృత్యం చేసి ఆకట్టు కున్నారు. అనంతరం పంతూగులపోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయాలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంజీర-మధుకరీయం" సారస్వత సభ

అమలాపురం,: తెలుగు భారతి ఆద్వర్యంలో కోనసీమవాసి, పుంభావసరస్వతి మహానీయ శ్రీకోరాడ రామ చంద్రకవి రచించిన "మంజీర-మధుకరీయం" సారస్వత సభ ఈనెల 14న స్థానిక వడ్డిగూడెంలోని కొండారెడ్డి వీధి చివర శ్రీలక్ష్మి నిలయంలో ఉదయం 9గంటలకు జరుగునని తెలుగు బారతి సమన్వయ కర్తలు ఆకొండి కృష్ణశాస్త్రి, అంకెం రంగారావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ముఖ్యఅతిధిగా విశ్రాంత ప్రొఫెసర్ సరిపల్లి సీతపాల్గోందురని ఈ సభకు బాలకవి జాన దుర్గా మల్లికార్జునరావులు అధ్యక్షులుగా పాల్గొందురు అని తెలుగు భారతి సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థను స్థాపించి సంవత్సర కాలం అయిన సందర్బంగా ఈ కవిసమ్మేళనం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ సభలో వెంకట సత్య సుబ్రహ్మణ్యం, గంటి దత్తాత్రేయ శర్మ, మారేపల్లి యజ్ఞనారాయణ, గరిమెళ్ళ స్వామిప్రసాద్, యెరుబండి రమణమూర్తి, మాడా రాము, శ్రీమతి వేదనపట్ల సాయిలక్ష్మి, డాక్టర్ శ్రీపాదరామకృష్ణ, నల్లా నరసింహమూర్తి, బి.వి.వి సత్యనారాయణ, బి .యస్.రాజులు పాల్గొనున్నట్లు తెలిపారు.

## అంబరాన్ని అంటిన "నక్షత్రస్కూల్ సంక్రాంతి సంబరాలు"



రావులపాలెం: రావులపాలెం శ్రీనక్షత్ర ఎడ్యూకేషన్ సోసైటీ వారి నక్షత్ర స్కూల్ నందు శుక్రవారం సంక్రాంతి సంభరాలు అంబరాన్ని తాకాయి. స్కూల్ ఫ్రిన్సపాల్ చలపతిరావు ఆద్వర్యంలో విద్యార్ధులు వేసిన హరిదాసు వేషదారన, గోపిక వేషదారణతో పాటు ఎడ్ల బండి, బోగిమంట, ముగ్గులపోటీలు, విద్యార్ధులు చేసిన నృత్యాలు, కోడి పందాలు, యంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కర్రి ఆశోక్ రెడ్డి మాట్లాడుతూ నక్షత్ర ఎడ్యూకేషన్ సోసైటి సభ్యులు రావుల పాలెంలో విద్యార్ధులకు మంచి విధ్యతో పాటు పోల్యూషన్ లేకుండా ఆహ్లాదంగా మంచి ఆరోగ్యంగా చదువును అందివ్వాలనే ఉద్దేశంతో ఈస్కూల్‌ను ప్రారంభించామన్నారు. అలాగే సాంస్కృతిక సాంప్రదాలకు చదువుల ఒత్తిడితో నేటి బాలురు దూరం అవ్వుతున్నారని వారికి తెలుగు సాంప్రదాయాలు తెలిపరచడానికి ఈ సంక్రాంతి సంబరాలు స్కూల్ ఆవరణలో నిర్వహించామన్నారు. మల్లిడి ఆంజినీకుమార్, చిన్నం వెంకటరెడ్డి, బేతరెడ్డి నాగిరెడ్డి, ఓగిరెడ్డి వెంకటరెడ్డి, మేడపాటి నాగిరెడ్డి, చింతా రామకృష్ణారెడ్డి సబ్బెళ్ల సత్యనారాయణరెడ్డి (సన్ని) ఎన్.వెంకటేశ్వరావు, ఫ్రైమరీ ఫ్రిన్సిపాల్ శ్రీమతి లతారెడ్డి, ఎఓ మేడపాటి విశ్వేశ్వరరెడ్డి(బాబ్జి)తోపాటు విద్యార్ధుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

### ఈ నెల 14 నుండి
## శ్రీగనికమ్మ అమ్మవారి తీర్థమహోత్సవములు



అమలాపురం : అమలాపురం వంటెద్దువారి వీధిలో వేంచేసియున్న శ్రీ గణపతి మరియు శ్రీ గనికమ్మ అమ్మవారి ప్రభల తీర్థ మహోత్సవములు ఈ నెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ట్లు శ్రీ గనికమ్మ అమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు ముచ్చర్ల వెంకట స్వామి నాయుడు తెలిపారు. 14వ తేదీన శ్రీగణపతి స్వామి వారికి అభిషేకములు, శ్రీగనికమ్మ అమ్మవారికి కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు తెలిపారు. 15వ తేదీన బ్రహ్మాండమైన ప్రభలతీర్థం నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. 16వ తేదీన అన్నసమారాధన జరుగునని కావున భక్తులెల్లరూ అమ్మవారిని దర్శించి తరించాలని ప్రార్ధించారు.

## అనపర్తి జి బిఆర్ ఆధ్వర్యంలో... యూత్ పార్లమెంట్ పోటీకి ఎంపికలు

కాకినాడ: యువతలో సామాజిక చైతన్యం ...రాజకీయ అవగాహన... పెంపొందించాలనే లక్ష్యంతో అనపర్తి జి బిఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో యూత్ మాక్ పార్లమెంట్ -2019 పోటీకి ఎంపికలు జరుగుతున్నాయని కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత ప్రభుత్వ యువజన సంబంధాలు - క్రీడా మంత్రిత్వ శాఖ(ఎన్ఎస్ఎష్ విభాగం) జిబిఆర్ విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వమించబడతాయని జిల్లాస్థాయి ఎంపికల భాద్యతను భారత ప్రభుత్వం తమకు అప్పగించిందన్నారు. 18-25 సం॥ల వయస్సు కలిగి డిగ్రీ చదివి, చదువుతున్న విద్యార్ధులు అర్హులన్నారు. ఆశక్తిగల అభ్యర్ధులు వీడియో అప్‌లోడింగ్ ద్వారా లేదా ఈనెల 17-19 తేదీల మధ్య జిబిఆర్ఆర్ కళాశాలకు నేరుగా హాజరుకావచ్చునని తెలిపారు. ఈనెల 28న ఎంపికైన అభ్యర్ధులతో విద్యాసంస్థల ప్రాంగణంలో మాక్ యూత్ పార్ల మెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన ముగ్గురు అభ్యర్ధులను అంత:రాష్ట్ర పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్ధులు, పేదరికం, స్వచ్ఛభారత్, కులతత్వం, వనసంరక్షణ, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, ఇంద్ర ధనస్సు, వ్యాధినిరోధక టీకాలు, ఆయూష్ మాన్‌భవ, నదులు తదితర అంశాలలో మాట్లాడాల్సి ఉంటుందన్నారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్ధులు తమ ధరఖాస్తుతో పాటు పై అంశాలపై మాట్లాడిన వీడియో క్లిపింగ్ జతచేయాల్సి ఉంటుందన్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు జిబిఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్,కార్యక్రమ నోడల్ అధికారి డా.జె.సురేష్ సెల్ 944171051ను సంప్రదిం చాలన్నారు.

## జన్మభూమికి ఆరోగ్యమంత్రి ప్రసంగం



అరకు : రాష్ట్ర ముఖ్యమంత్రి దత్తత తీసుకున్న అరకులోయ పెదాలబుడు పంచాయతీలో జరిగిన 6 వ విడత జన్మభూమిలో రాష్ట్ర గిరిజన మరియు ఆరోగ్యశాఖమంత్రి కిడారి.శ్రావణ్ కుమార్ ముఖ్యాతిముఖ్య అథిదిగా పాల్గొన్నారు ఈ సంధర్భంగా ఆయనా మాట్లాడుతూ మా నాన్నగారు లేని లోటు చీకటిల ఉందని ప్రజలకు తీరాని లోటు అని అన్నారు. అలగే ముఖ్యమంత్రి పెట్టిన కొన్ని ప్రభుత్వ పథాకాలు గురించి జన్మభూమిలో ప్రజలకు వివరించారు ఈ జన్మభూమిలో యస్.సి యస్.టి కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం ఐ.టి.ఎ పి.వొ డి.కె బాలాజి ఆరోగ్యశాఖ పాడేరునుండి అడిషనల్ డి.ఎమ్ అండ్ ఎచ్.వొ లీలప్రసాద్ వైస్.ఎమ్.పి అమ్మన్న ఎం.పి.పి అరుణకుమారి ఉపాధిహామీ అడిషనల్ ఏ.పి.డి టిడిపి కార్యకర్తలు అప్పాలు తదితరులు పాల్గొన్నారు ఈ జన్మభూమిలో బారిగా పెదాలబుడు పంచాయతీ జనబా తరలివచారు.

### అక్రమ కట్టడాలు కూల్చివేతా

అరకు: ముఖ్యమంత్రి దత్తత తీసుకున్నా అరకులోయ టౌన్‌షిప్‌లో గిరిజన నేతరులు కట్టుకున్న అక్రమకట్టడాలను పాడేరు సబ్ కలెక్టర్ వెంకటేశ్వర ఆదేశాల మెరకు అరకులోయ తహసీల్దార్ కార్యాలయం అధికారులు అయిన రెవిన్యూ ఇనస్పెక్టర్ సిసోబ్రుందో వి.అర్.వొలు పవన్ కళ్యాణ్ చంద్రకళ రాజేశ్వరి బలరాం రాంబాబు కొండబాబు ఆద్వర్యంలో అక్రమ కట్టడాలను జె.సి.బి సహాయంతో పడాగొట్టారు. అలగే ఇంకా ఎన్ని అక్రమ భవనాలు మిగిలి ఉన్నాయో అవికూడా పడాగొట్టేస్తామని అన్నారు.

## సత్యదేవుని హుండీ ఆదాయము 16 రోజులకు రూ.48.94 లక్షలు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు శుక్రవారం నిర్వహించారు. గడచిన 16 రోజులుకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.48,94,022/-( నలభై ఎనిమిది లక్షల, తొంభై నాలుగు వేల,ఇరవై రెండు రూపాయలు) రాగా బంగారం 20 గ్రాములు, వెండి 400 గ్రాములు, యుఎస్ఏ కరెన్సీ 365 డాలర్లు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 35 దిర్హమ్స్, సింగపూర్ 21 డాలర్లు,ఆస్ట్రేలియా 10 డాలర్లు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమన్ 300 బేసియా మరియు ఇతర విదేశీ కరెన్సీతో పాటుగా మరియు రద్దయిన కరెన్సీ రూ.13, 500/- లభ్యమయ్యాయి. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఈవో వి.త్రినాధరావు,ఏసి ఈరంకి.జగన్నాధరావు,పిఆర్వో తులా.రాముడు, చైర్మెన్ ఐవి.రోహిత్ మరియు పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, పురోహితులు, అర్చకులు, నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



అమలాపురం : తెలుగు సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియచెప్పాల్సిన అవసరం ప్రతిఒక్కరిపైనా ఉందని సామాజికవేత్త బండి రాధమ్మ అన్నారు. అమలాపురం జిల్లా బాలికోన్నత పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు సామాజికవేత్త బండి రాధమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం పాఠశాలకు తోరణాలు, పూలతో అలంకరించడంతో సంక్రాంతి రెండురోజుల ముందుగానే వచ్చినట్లు సంక్రాంతి శోభ సంతరించుకుంది. విద్యార్థులకు భరతనాట్యం, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, హరిదాసు వేషధారణ, ముగ్గుల పోటీలు నిర్వహించగా, భోగి మంటలు వేసారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు.

అనంతరం సభలో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు సంక్రాంతి శోభ సంతరించుకుంది. తెలియజేస్తూ శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎల్.వి. బాల, ముక్తేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం
### -మంత్రి లోకేష్



పెద్దాపురం: ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాన్ని దౌర్యన్యంగా విడదీసి, ఆంధ్రప్రదేశ్ ప్రజలను బయటకు పంపి 16 వేల కోట్ల లోటుబడ్జెట్‌తో ఉన్నప్పటికి రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా మన ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని రాష్ట్ర ఐ.టి., పంచాయతీ శాఖ మంత్రి నారాలోకేష్ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో జరిగిన 6వ విడత జన్మభూమి కార్యక్రమానికి హరీష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 16 వేల కోట్ల రైతు రుణ మాఫీ, 24 గంటలు కరెంటు, పెన్షన్ పుంపు చంద్రన పెళ్ళికానుక, ఉద్యోగభృతి, సంక్రాంతి కానుక, అన్న క్యాంటీను, పేదలకు శాశ్వత గృహనిర్మాణాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు మొదలగు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జగన్, మోడి కలిసి జగన్‌మోడిరెడ్డి జంట నటిస్తున్నారని, చంద్రబాబుపాలనపై దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ ప్రజా సంకల్పయాత్రలో మోగీ గురించి ఒక మాటకూడా మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. వైసీపీ మూడు డ్రామాలకు తెరతీసిందని వాటిలో ఎం.పిల రాజీనామ, రెండు కోడికత్తి, ముడవది 108 అంబులెన్స్ డ్రామాలని అన్నారు. రానున్న ఎన్నికలలో 25 పార్లమెంట్ స్థానాలు గెలిచి ప్రధాని ఎవరో చంద్రబాబు మాత్రమే నిర్ణయిస్తారని అన్నారు. అంతకు ముందు కట్టమూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. జలధార ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చిన రాజప్ప తెలిపారు.

### కట్టమూరు సభలో కలకలం

రాష్ట్ర ఐటి, పంచాయతీ శాఖ మంత్రి లోకేష్ పాల్గొనిన బహిరంగసభలో కట్టమూరు గ్రామ 3వ వార్డు మహిళలు తమకు గత కొంత కాలం నుండి త్రాగునీరు, రోడ్లు, కరెంటు సదుపాయలు లేవని సమావేశంలో తీవ్రస్థాయిలో లోకేష్‌ను నిలదీశారు. దీంతో దిగ్భ్రాంతి చేందిన లోకేష్ వారికి సర్ది చెప్పడానికి ప్రయత్నించారు. కాని మహిళలు తమ నిరసనను కొనసాగించారు. దీంతో సమావేశం హటాత్తుగా ముగించారు.

### ఆంధ్రవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో
## మంత్రి గంటా డాక్టరేట్ పట్టాలు ఇవ్వటం సమంజసమా
### -వై.యస్.ఆర్.యస్.యు.



విశాఖపట్నం: యూనివర్శిటీల యాక్ట్ ప్రకారం గవర్నర్ స్నాతకోత్సవంలో డాక్టరేట్ డిగ్రీలు, గోల్డ్‌మెడల్స్, ప్రశంసాపత్రాలూ ప్రధానం చేస్తారు. గవర్నర్ లేని యెడల గవర్నర్ అనుమతితో వైస్‌ఛాన్సలర్ డాక్టరేట్ డిగ్రీలు ప్రధానం చేయాలి. అలా కాకుండా దేశచరిత్రలో ఎక్కడాలేని విధంగా మంత్రి గంటా డాక్టరేట్‌లు పంపిణీచేయటం దారుణం. మంత్రిగారు, వేదికమీదకు రావటానికి జి.ఓ. తయారుచేయడం దానికి ముఖ్యమంత్రి చంద్రబాబుగారు పర్మిషన్ ఇవ్వటం దురదృష్టకరమని దీనిని ఖండిస్తూ వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈ రోజు ఆంధ్రయూనివర్శిటీ జ్యోతీరావు పూలే విగ్రహం దగ్గర విలేకారుల సమావేశం నిర్వహించటం జరిగింది. అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ మంత్రి గంటా స్నాతకోత్సవానికి రావటానికీ పర్మిషన్ లేని దొంగ జి.ఓ. తీసుకువచ్చారు. డాక్టరేట్‌లు ఎలా పంపిణీ చేస్తారు. ఎలా ప్రసంగిస్తారు అని ప్రశ్నిస్తున్నాం. మంత్రి గంటాగారు కార్పొరేట్ శక్తులకు,ప్రైవేట్ యూనివర్శిటీల కొమ్ముకాస్తూ స్నాతకోత్సవంలో మాట్లాడారన్నారు.

స్నాతకోత్సవాన్ని అవమానపరిచిన వి.సి. మంత్రి గంటాని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏ.యూ.ను వ్యాపార కేంద్రంగా మార్చి, బజారుకీడ్చిన ఘనత మంత్రి గంటాగారిదే. చంద్రబాబు నాయుడికి చిత్తశుద్ధి ఉంటే వి.సిని, గంటాని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంతవరకు ఇంజనీరింగ్ విద్యార్ధులకు పి.జి. విద్యార్ధులకు మరియు వృత్తి విద్య కోర్సులకు అభ్యసిస్తున్న విద్యార్ధులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ చేయకుండా ఈ పథకాన్ని నీరుగార్చింది. మరి 25 వేల కోట్ల రూపాయలు విద్యారంగానికి ఏవిధంగా ఖర్చు చేశారో మంత్రిగారు చెప్పాల్సిన అవసరం ఉంది. అన్ని విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసి గంటా శ్రీనివాసరావుచే త్వరలో జరుగనున్న సహాయ ఆచార్య నియామకాలతో గంటా శ్రీనివాసరావు పైరవీలను చేయడానికి పట్టు నిలుపుకోవటంలోని భాగంగానే వేదికమీద డిగ్రీలను ప్రధానం చేయటంలో ప్రధాన ఉద్దేశ్యం. ఈ విషయంపై కేంద్రమంత్రి జలదేకర్, రాష్ట్రపతిని కలవనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు అరకు పార్లమెంట్ అధ్యక్షులు టి.సురేష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్, కోటి రవికుమార్, ఎమ్.కళ్యాణ్, ఎమ్.సురేష్, బి.జోగారావు, విద్యార్థి నాయకులు: సుధీర్‌పాల్, త్రిలోక్ మరియు అధిక సంఖ్యలో విద్యార్ధులు పాల్గొన్నారు.

### రక్తదాన శిభిరాన్ని భగ్నం చేయటం దారుణం

జననేత వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిభిరాన్ని పర్మిషన్ ఇవ్వమనే నెపంతో వి.సి.గారు భగ్నం చేయటం దారుణమని, ప్రజలకు సేవచేసే కార్యక్రమం అని చెప్పినా వినకుండా రక్తదానం ఇంకా విద్యార్థులు చేసేవారు ఉన్న కూల్చటం దారుణమని వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు అన్నారు. గతంలో మహానాడు, జ్ఞానభేరి పేరుతో తెలుగుదేశం పార్టీ, పసుపుమయం చేసిన పెట్టించుకొని ప్రభుత్వం సేవాకార్యక్రమంలు నిర్వహిస్తే అడ్డుకోవటం దారుణమని విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి బి.మోహన్‌బాబు అన్నారు. వై.యస్.ఛాన్సలర్ అధికార పార్టీ తొత్తుగా వ్యవహరించటం దారుణమన్నారు.



గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ కోసం సెంచూరియన్ యూనివర్సిటీ మారిటైం మరియు షిప్ బిల్డింగ్ (సిఇఎంఎస్) సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ మధ్య విద్యార్థులకు శిక్షణకోసం సంయుక్తంగా సర్టిఫికెట్ కోర్సుల కొరకు ఒప్పందం సందర్భంగా సెంచూరియన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు వైస్ ఛాన్సలర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కమాండర్ పత్రాలు మార్పిడిచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. పల్లవి, రిజిస్ట్రార్ సీనియర్ అధికారుల సమక్షంలో రామకృష్ణరాజు, డీన్ ప్రొఫెసర్ రమణరావు డాక్టర్ వంశీ సిఇఎంఎస్ డాక్టర్ రంగారావు, డాక్టర్ సన్నీ మరియు సిమెన్స్ సీనయిర్ అధికారులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధపై అధ్యయనానికి అమెరికన్ కంపెనీతో ఒప్పందం



సాగర్‌నగర్: కృత్రిమ మేధపై అధ్యయనానికి అమెరికన్ కంపెనీ లెపెటస్ సొల్యూషన్స్‌తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శుక్రవారం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం హైదరాబాద్ ప్రాంగణం ప్రో-వైస్ ఛాన్సలర్ ఎన్.శివప్రసాద్ ల సమక్షంలో అమెరికా కంపెనీ లెపెటస్ సొల్యూషన్స్ ప్రతినిధులు అమృత సేతురామ్, హరీ ఎత్వాల్ ఒప్పంద పత్రాలపై సంతకం చేశారు. కృత్రిమ మేధ, డీప్ న్యూరల్ నెట్‌వర్క్‌లకు అవసరమైన సమాచారాన్ని సేకరించటం, క్రోడీకరించడం, విశ్లేషించడంలో గీతం పరిశోధకులు, విద్యార్థుల సహకారం తీసుకుంటామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కృత్రిమ మేధ పై గత 15 సంవత్సరాలనుంచి అమెరికాలోని నార్త్ కెరోలినా కేంద్రంగా తాము పనిచేస్తున్నామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా గీతం ఫిన్‌టెక్ అకాడిమి విద్యార్థులుతో వారు సమావేశం అయ్యారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా, గీతం ఫిన్‌టెక్ అకాడమి కో-ఆర్డినేటర్ లెబిన్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

### ఒక్కసారి రిటైరైతే

# బ్యాట్ పట్టను

## టీమిండియా సారథి విరాట్ కోహ్లీ

సిడ్నీ: అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాక ఎంతోమంది ఆటగాళ్లు లీగ్ టోర్నీలు ఆడుతుండటం చూస్తూనే ఉంటాం. దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్, న్యూజిలాండ్ మాజీ ఆటగాడు బ్రెండన్ మెక్‌కల్లమ్ ఈ కోవలోకే వస్తారు. అయితే టీమిండియా సారథి విరాట్ కోహ్లీ మాత్రం ఇందుకు భిన్నమట. ఒక్కసారి అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాక ఇక మ్యాచ్‌ల వైపు కన్నెత్తయినా చూడనని అంటున్నాడు. ఆసీస్‌తో వన్డే సిరీస్ శనివారం నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోహ్లీ పాల్గొని మాట్లాడాడు. అక్కడి మీడియా అడిగిన ప్రశ్నకు కోహ్లీ ఈవిధంగా సమాధానమిచ్చాడు.

అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాక మైదానం వైపు కన్నెత్తయినా చూడను. వీడ్కోలు పలికాక లీగ్ టోర్నీలు ఆడటానికి నాకు ఆసక్తి లేదు. ఇప్పటివరకు నేను సరిపడా క్రికెట్ ఆడేశాను. గత ఐదేళ్లలో నేను ఆడాలనుకున్న దానికంటే ఎక్కువే ఆడాను. ఇక రాబోయే మ్యాచ్‌లను బాగానే ఆడతాను. ఇప్పుడు ఇంతకంటే ఎక్కువగా ఏం మాట్లాడలేను. వీడ్కోలు పలికాక మాత్రం ఇక బ్యాట్ ఎత్తుకోను అని తెలిపాడు. టీమిండియా గురించి మాట్లాడుతూ.. వన్డే ఫార్మేట్లో టీమిండియా బ్యాటింగ్ దృఢంగా ఉంది. జట్టులో ఎంతో మంది ప్రతిభావంతులున్నారు. ఇక మిడిలార్డర్ సమస్య ఉన్నట్లు ఒకప్పట్లో అనిపించినా ఇప్పుడు దాన్ని క్రమంగా అధిగమించాం. మిడిల్ ఓవర్లలో అంటే 25-40 ఓవర్ల మధ్య బ్యాటింగ్ స్టైల్ మార్చాలని నిర్ణయించుకున్నాం.

# ప్రజాసంక్షేమమే టీడీపీ లక్ష్యం

## కుల, మతాలు, పార్టీలకు అతీతంగా నిరుపేద లబ్ధిదారులకు చంద్రన్న కానుకల పంపిణీ

## బిటి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన .. చెక్కుల పంపిణీ.. అన్న క్యాంటీన్ల ప్రారంభం

## మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: నిరుపేద లబ్ధిదారుల అభివృద్ధికై వేల కోట్లను వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా 111 సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని, ఇవే కాకుండా అదనంగా చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లి కానుక, యువ నేస్తం పథకం ద్వారా నిరుద్యోగ భృతి, చంద్రన్న సంక్రాంతి కానుక తదితర పథకాలను కులమతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికీ అందించడం జరుగుతున్నదని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆరవ విడత జన్మభూమి - మా ఊరులో భాగంగా భీమిలి నియోజకవర్గానికి చెందిన జివిఎంసి పరిధిలోగల సాగర్‌నగర్ వార్డు 6లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రాధాన్యత - నిరంతర సాధికారత పారదర్శకత, సుస్థిర అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నిరుపేదలకు ఇళ్లు, సీసీ, తారు రోడ్లు నిర్మాణాలు, ఎల్ఇడి వీధి దీపాల అమరిక, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, అంగన్వాడీ, పంచాయితీ భవనాలు, పాఠశాలల ప్రహారీ గోడలు, ఆట స్థలాలు తదితర నిర్మాణాలను కల్పించడం జరిగిందన్నారు. ప్రతీ ఇంటికీ తాగునీరు అందించడంతో పాటు పచ్చదనం పెంచి సుందరీకరణ, అన్న క్యాంటీన్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.

4, 5, 6 వార్డులకు గాను 122 కోట్ల విలువ గల 781 పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ముందుగా మంత్రి 6వ వార్డులో 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న బిటి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పసుపు, కుంకుమ కింద 299 ఎస్‌హెచ్‌జి గ్రూపులకు 2 కోట్ల 31 లక్షలను, బ్యాంకు లింకేజి కింద 30 ఎస్‌హెచ్‌జి గ్రూపులకు 1 కోటి 10 లక్షల చెక్కులను అందజేశారు. చంద్రన్న బీమా కింద రూ. 5 లక్షల చెక్కులను వాకాడ మణికు అందించారు. గర్భిణీలకు సీమంతాలను గావించారు. ఆడపిల్లలకు శానిటరీ నేప్‌కిన్‌లను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ హరినారాయణన్, విఎంఆర్‌డిఏ సెక్రటరీ శ్రీనివాస్, జెడ్‌పిసిఇఓ రమణమూర్తి, జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, మండలాధికారుల బృందం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు చేరువలో సంక్షేమ ఫలాలు

## జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు

కంచరపాలెం: ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జన్మభూమి -మాఊరు కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని ఉత్తరనియోజక వర్గం ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు పేర్కొన్నారు.

ఈమేరకు జీవీఎంసీ 38వ వార్డు కప్పరాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ మైదానంలో శుక్రవారం ఉదయం 40 , 41వ వార్డులకు సంబందించి నిర్వహించిన జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈసందర్బగా మాట్లడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువ కావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతోందని అన్నారు . నియోజకవర్గంలో ఎన్నో అభివృధి పనులు చేపట్టడం జరిగిందన్నారు . 570 మంది లబ్దిదారులకు గ ృహాలు కల్పించామని అలాగే 7520 మందికి రేషన్ కార్డులు అందజేశాయన్నారు . గడిచిన నాలుగు న్నరేళ్లల్లో 233 ప్రభుత్వ నిధులు వెచించ్చి 1571 పనులు పూర్తి చేయడం జరిగిందని ప్రస్తుతం 54 కొట్ల వ్యయంతో 44 పనులు చేపట్టాల్సి ఉందన్నారు.

ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే ఐ.సి.డి.ఎస్ అర్బన్ -1 పరిధిలో ఉన్న గర్బిణీలకు సీమంతం నిర్వహించి పసుపు కుంకుమలు అందజేశారు. కార్యక్రమంలో జన్మభూమి -మాఊరు ప్రత్యేక అదికారి జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ జి.వి.ఎస్.ఎన్ మూర్తి, గొపాలపట్నం తహశీల్దార్ పాత్రుడు, ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 సూపర్‌వైజర్ రాజేశ్వరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నజీర్, గంకల అప్పారావు, టీడీపీ అర్బన్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి పాలమర శెట్టి శ్రీనివాస్, టీడీపీ వార్డు నాయకులు వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.



**సభలో కుర్చీల కీచులాట..**

జన్మభూమి -మాఊరు కార్యక్రమం ప్రారంభంలోనే బీజేపీ టిడిపి వార్డు నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సభ ప్రారంభంలో స్టేజ్ పైకి టిడిపి మహిళా నాయకురాలిని ఆహ్వానించగా ఆమె కుర్చీలో కూర్చున్నారు. ఇంతలో అంగన్వాడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీమంతం కార్యక్రమానికి ఆమె లేవడంతో ఆమె కుర్చీలో బీజేపీ వార్డు అధ్యక్షుడు కూర్చున్నాడు . దీంతో కోపగించుకున్న టిడిపి మహిళా నాయకురాలు కుర్చీ తనకు కేటాయించిందని, తక్షణం కుర్చీపై నుంచి లేవాలని కోరడంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో అక్కడవున్న టిడిపి, బీజేపీ వార్డు నాయకుల మధ్య వివాదం చోటుచేసుకుంది. సభలో గొడవలు ఎందుకని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఇరు వర్గాలను శాంతిపజేశారు.

# అన్న క్యాంటీన్‌తో పేదలకు అందుబాటులో ఆహారం



నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీలో అన్న క్యాంటిన్ ప్రారంభించడం ఆనందంగా ఉందని రూ.5 లకే అల్పాహారం, భోజనం పేదలకు లభిస్తుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి చింత కాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రి దగ్గరలో అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అంతకుముందు జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో జివిఎంసీ పరిధిలో 24 అన్న క్యాంటీన్లను ప్రారంభించామని గ్రామీణ జిల్లాలో మొదటగా నర్సీపట్నంలో ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 160 క్యాంటీన్లు మంజూరైనట్లు తెలిపారు. పేదలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, దుర్వినియోగ పరిచి నట్లయితే మనకే నష్టం అని తెలిపారు. పింఛను అనేది బలహీనులకు మాత్రమే ఉద్దేశించబడింది అని దానిని వారికే పూర్తిగా చెందేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో 115 పంచాయితీలలో కార్యాచరణ ప్రణాళిక విడుదల చేస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ చైర్ పర్సన్ చింతకాయల అనిత మాట్లాడుతూ అన్న క్యాంటీన్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు స్వాగతం పలికారు. సభలో మంత్రి రాష్ట్ర రహదారులు భవనాల శాఖ వార్షిక డైరీని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి జిల్లా కలెక్టర్ ఇతర నాయకులు అధికారులు అన్న క్యాంటీన్ లో క్యూలో నిలబడి భోజనం తీసుకొని ఆరగించారు. నర్సీపట్నం ప్రజలు క్యాంటీన్ ఆహారం పట్ల సంతృప్తి ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి డివిజనల్ నోడల్ ఆఫీసర్, డిఎఫ్ఒ శేఖర్ బాబు, జెసి 2 ఎ. సిరి,, ఆర్డీవో విశ్వేశ్వరరావు ఏఎస్పీ ఆరిఫ్ ఆఫీస్, ఆర్ అండ్ బి ఎస్ సి మున్సిపల్ ఆర్‌జెడి వర్మ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ఆకర్ష్ షురూ

## జనసేనలో చేరిన పల్లా యుగంధర్

విశాఖపట్నం: ఏపీలో ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నేతలు జంపింగ్‌లు షురూ చేశారు. మరోవైపు అధికార, ప్రతిపక్ష పార్టీల అధినేతలు ఆపరేషన్ ఆకర్ష్ సైతం షురూ చేశారు. ఇప్పటికే టీడీపీ ఎమ్మెల్యే రావెల కిశోర్ బాబు జనసేన కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. త్వరలోనే బీజేపీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ.. పవన్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకుంటారని వార్తలు వినవస్తున్నాయి. తాజాగా.. కాంగ్రెస్ నేత పల్లా యుగంధర్ జనసేన తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నర్సీపట్నంలో.. పసుపులేటి బాలరాజు.. యుగంధర్‌కు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని చెప్పుకొచ్చారు.



సంత్ నిరంకారీ మిషన్ వారి డైరీని ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు మిరిపురి ప్రేమ్‌జీ, తదితరులు. ఈ కార్యక్రమంలో ఎల్. రాము, సుబ్బారావు, గద్దిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో 13న ముగ్గుల పోటీలు



విశాఖపట్నం :సంక్రాంతి పండగ సందర్భంగా జనసేన పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదీ ఆదివారం ఉదయం అక్కయ్య పాలెం 80 అడుగుల రహదారి సెంట్రల్ స్కూల్ పక్కన మధ్యాహ్నం ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మధ్యాహ్నం 1.30 నుండి పోటీలు జరుగుతాయని, బహుమతుల ప్రదానం మధ్యాహ్నం 3 గంటలకు ప్రముఖుల చేతులు మీదుగా అందచేయడం జరుగు తుందన్నారు.

ప్రథమ బహుమతిగా కేజీ వెండి, రెండో బహుమతిగా గోల్డ్ చైన్, మూడో బహుమతిగా 32 ఇంచెస్ టీవీ, 15 కన్సలేషన్ బహుమతులు అందచేయనున్నట్టు తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయం మరింత ఆదరణ పొందే విధంగా, సంక్రాంతి పండగ విశిష్టత చాటిచెప్పేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ముఖ్యంగా హిందువుల పండగల్లో సంక్రాంతికి అత్యంత విశేషం వుందన్నారు. భోగీ ముగ్గులు ప్రతీతి అన్నారు. దేశ, విదేశాలకు చెందిన మన సంస్కృతిని ప్రశంసిస్తుంటారని అన్నారు. అయితే మన దేశంలో పాశ్చాత్య పోక డలు పెరిగిన నేపథ్యంలో మన సాంప్రదాయానికి రానురాను ఆదరణ తగ్గుతోందన్నారు. ఈ నేపథ్యంలో మన విశిష్టత చాటిచెప్పే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మన విశాఖ నగరంలో మహిళల ప్రతిభను ప్రోత్సహించే విధంగా ఈ పోటీలు దోహదపడతాయన్నారు. రంగు రంగుల ముగ్గుల మధ్య ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని, పండగ ఎంతో సంతోషంగా నిర్వహించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలోని గొలగాని అశోక్ కుమార్ యాదవ్, గుంటూరు భారతి, ఉమ, విజయలక్ష్మి, హాసిని, తదితర మహిళలు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 8341287599, 9160639400ను సంప్రదించాల్సిందిగా కోరారు.




# జనవరి 30 నుంచి చివరి అసెంబ్లీ సమావేశాలు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల షెడ్యూలు ఖరారైంది. ఎన్నికలకు ముందు జరగనున్న చివరి సమావేశాలు కావడంతో ఈ అసెంబ్లీ సమావేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. జనవరి 30న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. వచ్చే నెల 7వ తేదీ వరకు 9 రోజులపాటు శాసనసభ సమావేశాలు కొనసాగుతాయి. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కోసం ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. విపక్షాలతో పాటు కేంద్రం తీరును ఎండగట్టేందుకు టీడీపీ రంగం సిద్ధం చేసుకొంటుంది. ఐదేళ్ల చంద్రబాబు పాలనను సభలో నిలదీయాలని వైసీపీ భావిస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లను రెట్టింపు చేస్తూ శుక్రవారం నాడు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు భారీగా కేటాయింపులు చేయనున్నట్లు ప్రభుత్వం చూపించే అవకాశం ఉంది. ఫిబ్రవరి 5న ఏపీ అసెంబ్లీలో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి యనమల రామక ృష్ణుడు ప్రవేశపెట్టనున్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com